వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 23, జూన్, 2023 16 పేజీలు



## కేంద్ర నిధులను
# డబ్బా కొట్టుకుంటున్న కేసిఆర్



2 లో..

భూపాలపల్లి, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను సీఎం కేసిఆర్ తన స్వంత పేరు పెట్టి డబ్బా కొట్టుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోది దేశంలో ప్రజలందరికి కరోనా వాక్సిన్‌ను ఉచితంగా పంపిణీ చేస్తే కేసిఆర్ మాత్రం 90 ఎంఎల్ తీసుకుంటూ ఇంట్లో పడుకున్నాడని, కేసిఆర్ కారును ఫైనాన్స్, బ్యాంకులు తీసుకుపోయే రోజులు దగ్గర పడ్డాయని పెద్ద ఎత్తున ధ్వజమెత్తారు.

- కేసిఆర్ కారును ఫైనాన్స్,బ్యాంకులు గుంజుకుపోతున్నాయి
- కేసిఆర్ 90ఎంఎల్ వాక్సిన్ తీసుకొని ఇంట్ల పండుకుంటున్నాడు
- సభకు పెద్ద ఎత్తున హాజరైన బీజేపీ శ్రేణులు
- బిజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపిన బండి

## అమరుల త్యాగాల ఫలమే తెలంగాణ రాష్ట్రం



16లో..

## అమరవీరుల త్యాగాలు మరువలేనివి



16లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళ శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు.



















# కేంద్ర నిధులను డబ్బా కొట్టుకుంటున్న కేసీఆర్





(మొదటి పేజీ తరువాయి..)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీజేపీ నియోజక వర్గ ఇంచార్జి చందుపట్ల కీర్తిరెడ్డి ఆద్వర్యంలో గురువారం రాత్రి నిర్వహించిన మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంకు హాజరైన తెలంగాణ రాష్ట్ర బీజేపీ అద్యక్షుడు బండి సంజయ్ ముందుగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంకు నియోజక ఇంచార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అద్యక్షత వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ బీజేపి అధిష్టానం ఆదేశాల మేరకు ఇంటింటికి బీజేపీ కార్యక్రమంను చేపట్టి ఇప్పటి వరకు 35 లక్షల కుటుంబాలను కలసి దేశంలో ప్రధానమంత్రి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరించటం జరిగిందని అన్నారు. దేశంలోని ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను అందజేసిన ఘనత కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదికి దక్కుతుందని, ఇతర దేశాలకు విభిన్నంగా భారతదేశంలో సుపరిపాలన అందిస్తున్న మోదిని రాజకీయ పార్టీలు విమర్శించటం పట్ల తీవ్రంగా ఖండించారు. దేశంలో మూడు కోట్ల మందికి ఇండ్లు కేటాయించగా అందులో తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షల 40 వేల ఇండ్లను మంజూరు చేయగా తాము ఇచ్చామని ప్రకటించుకోవటం సరికాదన్నారు. దేశంలోని 10 కోట్ల మంది పేద కుటుంబాలకు ఉచితంగా గ్యాస్, 10 కోట్ల మందికి మరుగుదొడ్లు, 80 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇస్తుండగా తెలంగాణ ప్రభుత్వం తాము ఇస్తున్నట్లు ప్రకటించు కుంటుందని విమర్శించారు. దేశంలో కరోనా సమయంలో ఉచితంగా 280 కోట్ల డోస్‌ల వాక్సిన్ పంపిణీ చేసి మాస్క్ లేకుండా స్వేచ్ఛగా జీవించే విధంగా చర్యలు తీసుకోగా తెలంగాణ సీఎం కేసిఆర్ మాత్రం 30, 90 ఎంఎల్ వేస్తూ నిద్ర పోతున్నారని ఎద్దేవాచేశారు. రైతు వేదిక, కమ్యూనిటిహాల్స్ నిర్మాణం, స్మశానవాటికలు, లైట్లు, రోడ్లు, గ్రామీణ సడక్ యోజన కింద రోడ్లు మంజూరు చేస్తే తెలంగాణ సీఎం మాత్రం తాను కేటాయించినట్లు ప్రకటించుకోవటంను ప్రజలు ప్రశ్నించాలని కోరారు. ఆయుస్మాన్ భవ స్కీం కింద పేద ప్రజలకు 5 లక్షల ఉచిత ఆరోగ్య భీమాను అమలు చేయగా కేసిఆర్ మాత్రం ఆరోగ్యశ్రీ కింద కార్పోరేట్ ఆసుపత్రులకు బిల్లులను చెల్లించనందున పేదలకు వైద్యం అందటం లేదని ఆరోపించారు. ఎన్నికల ముందు దళితులకు వ్యవసాయ భూమి, దళిత సీఎం, నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం, పోడు భూములకు పట్టాలు, డబుల్ బెడ్ రూంల కేటాయింపు, రైతు రుణమాఫీ వంటి అనేక పథకాలను అమలు చేస్తామని ప్రకటించిన కేసిఆర్ పిరికిపందలా మారి ఇప్పటి వరకు అమలు చేయటం లేదని దుయ్యబట్టారు. 1400 మంది బలిదానాలతో వచ్చిన తెలంగాణలో కేసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని, కేసిఆర్ కారును త్వరలో ఫైనాన్స్, బ్యాంకు వాళ్లు తీసుకుపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

రామగుండం పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి మోది సింగరేణిని ప్రవేటీకరణ చేయమని ప్రకటించినా, సీఎం కేసిఆర్ మాత్రం సింగరేణి ఎన్నికల్లో గెలవటం కోసం బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 51 శాతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వాటా ఉండగా కేంద్రం ఏవిధంగా ప్రవేటీకరణ చేస్తుందని ప్రశ్నించారు. ఓసీపీలను రద్దు చేస్తామని ప్రకటించిన కేసిఆర్ వాటి బందువులకు ప్రాజెక్టులను అప్పగించారని బండి సంజయ్ విమర్శించారు.

### రాష్ట్ర మంతా నిరసన స్వరాలే.....

పోరాడి సాధించుకున్న, బలిదానాలతో దక్కించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు నిరసన స్వరాలు పెరిగిపోయాయని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మన నీరు, మన నిదులు, మన నియామకాలు అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసిఆర్ తొలుత దళిత సీఎంను చేస్తామని ప్రకటించి అధికార దాహంతో తానే సీఎంగా అవతారమెత్తి తెలంగాణ రాష్ట్రంను మిగులు బడ్జెగా ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చి తన కుటుంబానికి మాత్రం రాష్ట్ర ధనంను కట్టబెట్టుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ వర్గం సుఖంగా లేదని అన్ని వర్గాల ప్రజల నిరసన స్వరం వినిపించటం జరుగుతుందని, ఆర్టీసి, కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఆశ, అంగన్‌వాడీ, పంచాయతీ సెక్రటరీలు, ఐకేపీ, రేషన్‌డీలర్లు, టీచర్లు తదితర అన్ని రంగాలకు చెందిన వారు తమ సమస్యల పరిష్కారంకు నిరసన తెలుపుతున్నారని అన్నారు. ఆడపడుచులకు అన్ని రంగాల్లో అండగా ఉంటామని ప్రకటించిన కేసిఆర్ వారి పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు మహిళలను వేదింపులకు గురి చేస్తున్నా పట్టించుకోవటం లేదని ఆరోపించారు. 30 శాతం దళిత బందులో కమీషన్‌లు బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంఎల్ఎలు, ప్రజాప్రతినిధులు వసూలు చేసారని చెప్పిన సీఎం కేసిఆర్ అవినీతిని ఒప్పుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి, కుటుంబ పాలన సాగుతుందని, రానున్న రోజులలో కుటుంబపాలనకు చరమగీతం పాడాలని, దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతున్న బీజేపీని గెలిపించాలని కీర్తిరెడ్డి ప్రజలను కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు కన్నం యగేందర్, రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, ఉదయ్‌ప్రతాప్, నాగపూరి రాజమౌళి, చాడ రఘునాధరెడ్డి, వెన్నంపల్లి పాపయ్య, పట్టణ అద్యక్షుడు సామల మదుసూధన్‌రెడ్డి, ఓబీసీ జిల్లా అద్యక్షుడు దొంగల రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, ఏడునూతుల నిశిధర్‌రెడ్డి, బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ ఉపాద్యక్షుడు అప్పాని శ్రీనివాస్, సుజేందర్, పాండ్రాల మల్లేష్, నాయకులు బట్టు రవి, ఉనుకొండ రామక్రిష్ణ, ఓరుగంటి భగవాన్, మందల రఘునాధరెడ్డి, మాచనవేని రవీందర్, తోట ఓదెలు, ఊరటి మునేందర్, నాంపల్లి కుమార్, వేశాల సత్యవతి, జోగుల కుమార్, కోరే సుధాకర్, కంబాల రాజయ్యా, తుమ్మేటి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## గోవధ నిషేద చట్టాన్ని అమలు చేయాలి




**రాయపర్తి,ప్రభాతవార్త**

గోవధ నిషేద చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షులు మహేష్ అగర్వాల్,అనిమల్ వెల్ఫేర్ బోర్డు మెంబర్ కమలేష్ దాస్ మహారాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని జయరాం తండా గ్రామంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.బక్రీద్ పండుగ సందర్భంగా చట్టవిరుద్దంగా గోవధ జరగకుండా సంబంధిత శాఖను ఆదేశించి గో వధ జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.బక్రీద్ పండుగకు కనీసం 30 రోజుల ముందుగానేఈ ఆదేశాలు జారీ చేయాలన్నారు.మన రాష్ట్రంలో సింహాలను చంపితే నాన్ బేలబుల్ కేసు ఉంటుందని ఆవులను చంపితే ఎలాంటి కేసులు ఉండకపోవడం ఆశ్చర్యకరమన్నారు.అక్రమ వధకు పాల్పడుతున్న కసాయి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక పోలీస్ బృందాలను టాస్క్‌ఫోర్స్‌లను నియమించాలన్నారు. కార్యక్రమంలో శివశక్తి గోశాల ప్రెసిడెంట్ లావుడియా మాంజా,లకావత్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీలో దశాబ్ది ఉత్సవ ముగింపు వేడుకలు



**గణపురం, జూన్ 22, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవ ముగింపు వేడుకలను సర్పంచ్ నారాగాని దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన అమరులకు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పోతర్ల అశోక్, పంచాయతీ కార్యదర్శి వజీఏందర్, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల విస్తృత ప్రచారం

**చర్ల ప్రభాతవార్త:**

చర్ల మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని చేపటుట్ట జరిగింది. ఇందులో భాగంగా 74వ బూతులో ఇంటింటికి తిరుగుతూ పేద ప్రజల కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా యనబయ్ కోట్ల మందికి ఉచిత రేషన్ కేంద్ర ప్రభుత్వం అందజేస్తుంది. పన్నెండు కోట్ల మంది రైతులకు ఏడాదికి రూ.6వేలు ఆర్థిక సమాయం అందజేస్తుంది. ఎరువులకు పెద్ద ఎత్తున సబ్కిడి అందజేస్తుంది, గ్రామపంచాయతీలకు నేరుగా గ్రామాల అభివృద్ధికి, గ్రామాల రహదారుల నిర్మాణానికి, కేంద్ర ప్రభుత్వం ఎన్నో నిధులు మంజూరు చేస్తుంది. ఈ తొమ్మిది ఏండ్ల పాలనలో నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశం ఎంతో అభివృద్ధి చెందింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నక్క కన్నరావు, భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపురి సురేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆలం సమ్మయ్య, యూత్ నాయకులు రాచకొండ అనిల్, చిత్తూరు వినోద్‌కుమార్, బూత్ అధ్యక్షులు సంతపురి రఘువంశి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలంటూ టవరెక్కి రైతు ఆత్మహత్య యత్నాం

నెక్కొండ, జూన్ 22, ప్రభాతవార్త

భూముల హద్దుల విషయంలో జరిగిన అన్యాయంపై మనస్థాపానికి లోనైన రైతు న్యాయం చేయాలంటూ సెల్‌టవర్ ఎక్కి ఆత్మహత్య యత్నానికి యత్నించిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం నెలకొంది. బాధితుడి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన పులి రమేష్ అనే రైతు గ్రామ సమీపంలోని సర్వే నెంబర్ 257/2లో సుమారు రెండు ఎకరాల పంట భూమి ఉందన్నారు. అట్టి భూమికి ఉన్నటువంటి దారిని సమీపంలో ఉన్న తాడెం నర్సయ్య, బూడిద శరబందం, బూడిద



అశోక్‌లు ఆక్రమించుకున్నారన్నారు. తాను కొనుగోలు చేసిన భూమికి అమ్మిన వ్యక్తి దారి చూపించినా వీరు దారి లేదని బెదిరిస్తున్నారన్నారు. దీనిపై సంబంధిత అధికారులకు సర్వే చేయించేందుకు దరఖాస్తు పెట్టుకున్నారన్నారు. అయినప్పటికి సర్వేకు సహకరించక సదరు వ్యక్తులు తనను బెదిరించారన్నారు. పలుమార్లు అధికారుల చుట్టు తిరిగినా ఫలితం లేకుండా పోయిందన్నారు.

సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యా యత్నం....

కాగా తీవ్ర మనస్థాపానికి లోనైన బాదిత రైతు గురువారం మండల కేంద్రం చేరుకొని బ్యాంక్ చెంతనే ఉన్న సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య యత్నం చేసుకోబోయాడు. తనకు న్యాయం జరిగేంత వరకు దిగేది లేదంటూ అక్కడ కూర్చుండిపోయాడు. అనంతరం విషయం తెలుసుకున్న ఇంచార్జి తహసీల్దార్ గద్ద మధుసుధన్ ఘటన స్థలానికి చేరుకున్నారు. ఆర్డీవో వద్దకు తీసుకెళ్లి సమస్య పరిష్కరించే విధంగా చూస్తామని ఇంచార్జి తహసీల్దార్ హామి ఇచ్చారు. దీంతో రైతు టవర్ దిగి కిందికి వచ్చారు.

**కానిస్టేబుల్ అత్యుత్సాహం..**

ఈ సందర్భంగా రైతు రమేష్ విలేకరులతో తమ గోడు వెల్లబోసుకున్నారు. భూ తగాదాలో పలుమార్లు తాను పోలీస్టేషన్‌కు వెళ్లగా కానిస్టేబుల్ అత్యుత్సాహం చూపిస్తున్నాడని రైతు ఆరోపిస్తున్నారు. జరిగిన గొడవపై విచారణ చేపట్టక భూమిని ఆక్రమించుకున్న వారికే వంత పాడుతున్నారన్నారు. ఎన్ని సార్లు పోలీస్టేషన్‌కు వచ్చినా బెదిరిస్తూ వారికి సహకరిస్తున్నాడన్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలీసు ఇలా పక్షపాతంగా వ్యవహరించడం సరికాదన్నారు. పోలీస్ కానిస్టేబ్‌పై చర్యలు తీసుకోవాలంటే పోలీస్ కమీషనర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## నేరాలు-దారుణాలు

## అమరుల ఆశయం కోసం కాదు అధికార దాహం కోసమే ప్రభుత్వం నివాళ్లు

**-కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్**

నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త



అమరత్వంతో రాష్ట్రం సిద్ధించిన కేసీఆర్ పాలనలో బంది కాబండిందని, రాష్ట్రం ప్రభుత్వం అమరుల ఆశయం కోసం కాకుండా అధికార దాహం కోసం నివాళ్లు అర్పిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ పేర్కొన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం కోసం విషం మింగి బ్రతికున్న వీరుడు దండెం రతన్‌కుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమరుల ఆశయాలను గంతలు కట్టిందని కండ్లకు గంతలు కట్టుకొని అమరవీరుల స్థూపానికి నివాళ్లు అర్పిస్తున్న ఉద్యమకారున్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అరెస్టు చేయించడాన్ని ఖండించారు. దండెం రతన్‌కుమార్ మాట్లాడుతూ నిరసనలతో ఏర్పడ్డ రాష్ట్రంలో నిరసన వ్యక్తం చేసే హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం తీరును పోలీసుల నిర్భంధాలను దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం నీళ్ల, నిధులు, నియామకాలు, గాలికి బందిలి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతూ కేసిఆర్ కుటుంబం లక్షల కోట్లకు పడగెత్తిందని, తుది దశ తెలంగాణ పోరాటంలో తెలంగాణ ఉద్యమకారులు ఏకం కావాలని తెలంగాణకు ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గౌరవం, గుర్తింపు దక్కుతుందని పేర్కొన్నారు.

## ఐఈఈఈ క్విజ్ పోటీల్లో విజేతగా జమయుఖి విద్యార్థి

చెన్నారావుపేట, జూన్ 22, ప్రభాతవార్త



ఐఈఈఈ ఇంటర్నేషనల్ క్విజ్ పోటీల్లో మండలంలోని జయముఖి కళాశాల విద్యార్థి విజేతగా నిలిచారు. స్థానిక కళాశాలలో ఈఈఈ విభాగం ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నుండి మరో 450మంది విద్యార్థులు ఎడ్యూకేషన్ వీక్ 2023 సంవత్సరం క్విజ్ పోటీల్లో పాల్గొన్నారని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ విభాగంలో కళాశాలకు చెందిన ఈఈఈ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి పసునూరి రాహుల్ ప్రతిభ చాటారన్నారు. ఏకంగా క్విజ్ పోటీల్లో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచాడన్నారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థి ఇంటర్నేషనల్ స్థాయి క్విజ్ పోటీల్లో ప్రతిభ చాటడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రపంచ స్థాయి విద్యార్థుల్లో పోటి పడుతూ అగ్రస్థానంలో నిలిచాడన్నారు. ఈ మేరకు యునైటెడ్ స్టేట్ ఐఈఈఈ కొల్ల బ్రోటెక్ నుండి ప్రశంస పత్రం టీషర్ట్‌లను అందుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు కళాశాలలో విద్యార్థినిని గురువారం అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి, రజినీకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

రఘునాథపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :



కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కంచనపల్లి గ్రామానికిచెందిన కౌడగాని రాజేందర్ ఇందిర దంపతుల కుఆరుడు కౌడగాని రమేష్(30) అదే గ్రామానికి చెందిన సునీతతో మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అప్పటినుంచి వారు తరుచూ గొడవలుపడుతుండడంతో గ్రామ పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి కాపురానికి వెళ్లేలా నచ్చచెప్పారు. ఈ క్రమంలో గత సంవత్సరం క్రితం జీవనోపాధి కోసం భార్యభర్తలు ఇద్దరు కలిసి హైదరాబాద్ వెళ్లడం జరిగింది. అక్కడ కూడా మళ్లీ భార్య భర్తలు ఇద్దరి మధ్య గొడవలుజరగగా ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో అతనిపై కేసు నమోదు కావడం జరిగింది. దీంతో మనస్థాపానికి గురైన రమేష్ బుధారం సాయంత్రం పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకోగా గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆస్పత్రిలో వైద్యులు చికిత్స అందిస్తుండగా గురువారం మృతిచెందాడు. మృతుడి తల్లి పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త

భార్య భర్తల మధ్య వచ్చిన చిన్నపాటి గొడవల కారణంగా ఓ వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ముత్తోజిపేట గ్రామంలో బుదవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన పిండి మానస గణేష్‌ల మధ్య చిన్నపాటి వాగ్వివాదం జరిగింది. దీంతో క్షణికావేశానికి గురైన మానస ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని మృతిచెందింది. వీరికి ఒక బాబు, పాప ఉన్నారు. కాగా మానస బంధువులు మృతికి భర్తే కారణం అంటూ గొడవకు దిగారు. తనకున్న ఆస్థి అంతా ఇద్దరి పిల్లల పేరు మీద రాయాలని పట్టుబట్టారు. దీంతో ఆస్థినంతా పిల్లల పేరా రాయడంతో ఉద్రిక్తత సర్దుమనిగింది. పోలీసులు శవపంచనామా చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు. గురువారం దహన సంస్కారాలు నిర్వహించారు.

## పుట్టిన రోజు సందర్భంగా గురుకులానికి అల్మార బహూకరణ

చెన్నారావుపేట, జూన్ 22, ప్రభాతవార్త

తన కూతురు పుట్టిన రోజు సందర్భంగా విద్యావేత్త కస్తూర్భా గురుకులానికి అల్మారాను అందించారు. లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, విద్యావేత్త కాసుల రవికుమార్ కూతురు సాహితి, సిరి పుట్టిన రోజు వేడుకలు స్థానిక కస్తూర్భా గురుకులంలో బాలికల సమక్షంలో నిర్వహించారు. వేడుకలకు గుర్తుగా విద్యార్థుల సౌకర్యార్థం గురుకులానికి అల్మారాను అందించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులకు తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ముఖ్యంగా ఆంగ్లభాషలో పట్టు సాధించేందుకు తగిన పుస్తకాలు అందిస్తామన్నారు. కాగా గురుకులానికి అల్మారా అందించిన వారికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, ఉపాధ్యాయులు తేజస్విని, షాహీనా, సంధ్య, పల్లవి, సరస్వతి, దేవిక, సుజాత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ అమరవీరులకు ఘన నివాళి

**- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త

తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల చివరి రోజు సందర్భంగా నేటి ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ అమరవీరులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కొరకు తొలిదశ నుండి మలి దశ వరకు ఆత్మగౌరవ బావుట కొరకు ప్రాణాలర్పించిన ఎందరో త్యాగదానుల స్పూర్తిని స్మరిస్తూ వారి పవిత్రతకు శాంతిచేకూరాలని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, పట్టణ ప్రముఖులు, మహిళా సమాఖ్యసభ్యులు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



## నవోదయలో సిద్దార్ధ విద్యార్థి ప్రతిభ

చెన్నారావుపేట, జూన్ 22, ప్రభాతవార్త

నవోదయ పరీక్షలో సిద్దార్ధ విద్యాలయం విద్యార్థి సత్తా చాటారు. నవోదయ గురుకులాల్లో ఆరో తరగతికి గాను నిర్వహించిన పరీక్షా ఫలితాల్లో సిద్దార్ధ గురుకులం విద్యార్థి రిషిక్ సత్తాచాటి సీటు సంపాదించాడు. ఈ మేరకు స్థానిక సిద్దార్థ గురుకులంలో సత్తాచాటిన విద్యార్థిని గురుకులం కరస్పాండెంట్ కందిగోపాల్‌రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి నవోదయలో సీటు సాధించడం గర్వకారణమన్నారు. పట్టుదలతో చదివే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. ఇలానే రానున్న రోజుల్లో విద్యార్థి మరిన్ని విజయాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జగదీశ్వర్, మేడి రమేష్‌గౌడ్, బొనగాల రమేష్‌గౌడ్, కొండపర్తి కృష్ణమోహన్, పొన్నం రమేష్, ఆరె రాజు, బాదావత్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ నిధులను పార్టీ ప్రచారాలకు ఖర్చు చేయడం సిగ్గుచేటు



**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం**

**-తహశీల్దార్‌కు వినతిని అందించిన కాంగ్రెస్ శ్రేణులు**



మహాముత్తారం, జూన్ 22, ప్రభాతవార్త

టిపిసిసి కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు, ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు దశాబ్ది దగా పేరుతో గురువారం మహాముత్తారం మండలంలో నిరసన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సదువలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈమేరకు పిఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేయడం సిగ్గుచేటన్నారు. ధాన్యం కొనుగోలు జరిగిన ఇప్పటికీ రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదన్నారు. రాష్ట్రంలో ప్రజలు నిరాశ నిస్పృహలతో ఉన్నారన్నారు. కేసిఆర్ ప్రభుత్వం మాటలు చెప్పడం చేసిందేమి లేదన్నారు. ఈనిరసన కార్యక్రమంలో పిసిసి సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, జడ్పీటీసీ శారద, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ముక్కెర రాజమల్లు, మండల ఉపాధ్యక్షుడు గద్దం రాజబాపు, రామోజీ, మండల మహిళా ఉపాధ్యక్షురాలు బౌతు రమ్య, కో-ఆప్షన్ మెంబర్ నజీర్‌ఖాన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి పక్కల రాజబాబు, ఎస్టీసెల్ అధ్యక్షుడు అనువ వెంకటయ్య, బిసిసెల్ మండల ఉపాధ్యక్షుడు ముక్కెర రాజు, మండల సంయుక్త కార్యదర్శి ధన్‌సింగ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గాదె రవీందర్, కొండగోర్ల అశోక్, మండల ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, కొర్లకుంట మాజీ సర్పంచ్ ముక్కెర రాంనారాయణ గౌడ్, మహాముత్తారం టౌన్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సుదాకర్ గౌడ్, మహాముత్తారం, కొర్లకుంట, పోలంపల్లి గ్రామశాఖల అధ్యక్షులు లింగమల్ల రాజయ్య, శ్రీనివాస్, వెంకటరాజం, మహాముత్తారం గ్రామ యూత్ అధ్యక్షుడు మాడెం ప్రసాద్, వార్డు మెంబర్ దామరకుంట తిరుపతి, నాయకులు మార్క బాపు, రాధారపు పోచయ్య, పసుల సారయ్య, లింగమల్ల మల్లేష్, బౌతు స్వామి, సముద్రాల రాజు, సమ్మయ్య, యూత్ నాయకులు జోడ విజేందర్, రజాకర్, బోడ సాగర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాటారం వార్త



## మేదరి సంఘం ఆధ్వర్యంలో పరామర్శ

మల్హర్‌రావు, జూన్ 22, ప్రభాతవార్త

మల్హర్‌రావు మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి సంఘం ప్రచార కార్యదర్శి రేపాల శంకరయ్య ఇటీవల గాయపడగా జిల్లా అధ్యక్షుడు గైని రమేష్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈసందర్భంగా ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు. అదేవిధంగా మల్హర్‌రావు మండలం గాదంపల్లెకు చెందిన రేపాల నర్సయ్య తండ్రి రేపాల రాజయ్య మరణించగా 5వ రోజులో భాగంగా వారి కుటుంబాన్ని పరామర్శించి, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈపరామర్శలలో మేదరి సంఘం కాటారం మండల కోశాధికారి రేపాల రాజేశ్వర్, తాడిచర్ల, గాదంపల్లెకు చెందిన మేదరి సంఘం నాయకులు, కులస్థులు పాల్గొన్నారు.

## కాటారం ఇంచార్జ్ సర్పంచ్‌గా నాయిని శ్రీనివాస్

కాటారం, జూన్ 22, ప్రభాతవార్త



కాటారం ఇంచార్జ్ సర్పంచ్‌గా నాయిని శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈమేరకు అధికారులు గురువారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. సర్పంచ్‌గా విధులు నిర్వర్తించిన తోట రాధమ్మ అనారోగ్య కారణాల వల్ల ఈనెల 15న వైద్య పరీక్షల నిమిత్తం వెళ్లినందున ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్‌కు తాత్కలిక సర్పంచ్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## విత్తనాలను ఎమ్మార్పి ధరలకే అమ్మాలి

మహాముత్తారం, జూన్ 22, ప్రభాతవార్త



పోలీస్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో విత్తన డీలర్లతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని, రైతులకు ఎమ్మార్పి ధరలకే విత్తనాలు అమ్మాలని సూచించారు. రైతులకు ఖచ్చితంగా బిల్ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలు అమ్మినా, నాసిరకం విత్తనాలు అమ్మినా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి కలువల సతీష్, ఎస్ఐ సుధాకరి దాసరి హెచ్చరించారు. గ్రామాల్లో తిరుగుతూ లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మిన వారి యొక్క సమాచారం ఇస్తే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో వారితో పాటు వివిధ గ్రామాల విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## మండల పరిషత్‌లో అమరులకు ఘన నివాళులు



కాటారం, జూన్ 22, ప్రభాతవార్త

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం కాటారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ అమర వీరులకు నివాళులను అర్పించారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, ఏపిఓ నేరెడ వెంకన్న, మండల పరిషత్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం

మహాముత్తారం, జూన్ 22, ప్రభాతవార్త



మండలంలోని నర్సింగాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసంను నిర్వహించినట్లు అంగన్‌వాడీలు తెలిపారు. పిల్లలకు తొలిమెట్టు అంగన్‌వాడీలేనని, ప్రతి కుటుంబంలోని రెండున్నర యేండ్లు దాటిని పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలని కోరారు. తద్వారా వారు సహజసిద్ధంగా ఆటపాటలు నేర్చుకుంటారన్నారు. దీంతో పిల్లల మెదడు చురుకుగా పని చేసేందుకు వీలుగా ఉంటుందని సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీలు నిర్మల, స్వరూప, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం



**-రోజుకో కొత్త పథకంతో ప్రజలకు మాయమాటలు**

**-గణపురంలో కాంగ్రెస్ ర్యాలీ..కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం**

గణపురం, జూన్ 22, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ అన్నారు. టిపిసిసి ఆదేశాల మేరకు మండలకేంద్రంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి కేసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రజలకు సరైన పథకాలు అందజేయకుండా ప్రజాధనాన్ని ఇష్టం వచ్చినట్లు దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. 9సంవత్సరాల కాలం పాటు లేని అభివృద్ధి ఇప్పుడు దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు రోజుకో కొత్త పథకాన్ని ప్రజల ముందుకు చూపి ఆశ పెడుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ మాటలను ఎవరు నమ్మరని మోసపూరిత మాటలేనని వారు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పేద ప్రజలకు న్యాయం చేస్తుందని వారు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, మాజీ జడ్పీటీసీ ముత్యాల రాజయ్య, ఎంపిటీసీ కాలియా సాగర్, సీనియర్ నాయకులు సుంకరి సుధాకర్ రెడ్డి, భువన సుందర్, ఒద్దుల అశోక్ రెడ్డి, ఒరుగంటి కృష్ణ, మల్లేష్, పోశాల మహేష్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డుకు భూములు ఇవ్వబోమని వినతి

చిట్యాల, జూన్ 22, ప్రభాతవార్త



మంచిర్యాల నుండి వరంగల్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డుకు తమ వ్యవసాయ భూములు ఇవ్వబోమని మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన రైతులు భూపాలపల్లి డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డు అధికారికి గురువారం వినతిపత్రం అందజేశారు. 2019నుండి జిల్లా కలెక్టర్, ఆర్డీఓలకు పలుమార్లు కలిసి వినతిపత్రాలు అందజేసినట్లు రైతులు బిల్లా సత్యనారాయణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, భద్రయ్య, దేవేందర్, ఒదేలు తెలిపారు. నేషనల్ హైవే రోడ్డు మూలంగా తమకు ఉన్న ఒక్కగానొక్క స్థిరాస్తి సాగు భూములు కోల్పోతే తమకు మరో ఆస్తిపాస్తులు లేవని రైతులు వాపోతున్నారు. గత నాలుగేళ్లుగా జిల్లా అధికారులకు మొరపెట్టుకున్న స్పందించకపోవడం విచారకరమన్నారు. తమ భూములు కోల్పోతే ఆత్మహత్యలే శరణ్యమని వాపోతున్నారు. తమ గోడును ఆలకించి తమ భూముల్లో నుంచి వెళుతున్న నేషనల్ హైవే రోడ్డును రద్దు చేయాలని పేర్కొన్నారు.

# ఉద్యమంలో అమరుల త్యాగాలు మరువలేనివి



ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త : తెలంగాణ ఉద్యమం 1969నుంచి 2014వరకు సుదీర్ఘంగ 60సంవత్సరాల పాటు కొనసాగిందని, తెలంగాణ ఉద్యమంలో అమలరు త్యాగాలు మరువలేనివని ఆర్ట్స్ అండ్ సైనన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమలరు సంస్మరణ దినోత్సవాన్ని గురువారం కళాశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా అమరులకు రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా కొనసాగిన ఉద్యమంలో మొదటి దశ ఉద్యమంలో 300మంది విద్యార్థులు మలిదశ ఉద్యమంలో 1200మంది తమ ఆత్మబలిదానం చేశారన్నారు. మనం అనుభవిస్తున్న ప్రత్యేక తెలంగాణ ఫలితాలు అమరులకు అంకితం చేయాలని ఆయన అన్నారు. సాధించుకున్న తెలంగాణలో అందరు అభివృద్ధి భాగస్వాములు కావాలని, అప్పుడే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని ప్రిన్సిపల్ బన్న ఐలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.






## ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త : ప్రత్యేక రాష్ట్రసాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అన్నారు. పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగులు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. అమరవీరులు కన్న తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపి ముందుకు తీసుకొని వెళ్లవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. వారి త్యాగాలు, బలిదానాలు, వృధా కావద్దన్నారు. వారి స్ఫూర్తితో ముందుకు కదలాలి అన్నారు. నేడు విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో తెలంగాణ అమరవీరుల సంస్మరణార్థం ఉద్యోగులు, విద్యార్థులు రెండు నిముషాలు మౌనం పాటించి వారికి ఘన నివాళులర్పించారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 29మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త : కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 29మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

## రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి




గార్ల, జూన్22 ప్రభాతవార్త: రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. ఏఐకెఎంఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం రైతాంగం సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు స్థానిక పార్టీ కార్యాలయం నుండి ప్రధాన వీధుల గుండా తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వానాకాలం సమీపించినందున రైతాంగానికి కల్తి లేని అన్నిరకాల నాణ్యమైన విత్తనాలను, ఎరువులు, పురుగు మందులను ప్రభుత్వం సబ్సిడీపై అందించాలని, కాని ప్రభుత్వం, వ్యవసాయశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో వ్యాపారులే గ్రామాల్లో కల్తివిత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అధికధరలకు అంటగట్టడమే కాకవడ్డీలతో సహ పంటలు వారికి అప్పజెప్పే ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. సాగుచేసు కుంటున్న పోడురైతులందరికి పట్టాలు ఇవ్వాలని, రైతుబంధు పథకాన్ని వర్తింపచేయాలని కోరారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మట్టపల్లి వీరభద్రం, ఉపాధ్యక్షులు మానియా, సహాయకార్యదర్శి వాంకుడోత్ సక్రు, పివైఎల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ గణేష్, మండల అధ్యక్షులు జగన్, నాయకులు గొల్ల మాధవరావు, లాలా, పి.వెంకటేశ్వర్లు, దబ్బెటి శారద, జాటోత్ వీరన్న, సుధాకర్, తేజావత్ వెంకట్రామ్, ఆంగోత్‌మంగ్యా, వీరు, సైదులు, లచ్చమ్మ, తదితరులున్నారు.

## హయ్యర్ ఎడ్యుకేషన్ ఎక్సెలెన్స్ అవార్డును అందుకున్న కేయూ ఇంజనీరింగ్ విద్యార్థినిలు







ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త : కేయూ ఇంజనీరింగ్ విద్యార్థినిలు తెలంగాణ రాష్ట్ర హయ్యర్ ఎడ్యుకేషన్ ఎక్సెలెన్స్ అవార్డును అందుకున్నట్లు ప్రిన్సిపాల్లు ఆచార్య పి.మల్లారెడ్డి ఆచార్య ఎం.సదానందం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అవార్డు అందుకున్న విద్యార్థులలో యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్) నుంచి బీటెక్, సీఎస్ఈ విద్యార్థిని లుక్క స్నేహిత, బిటెక్ సివిల్ విద్యార్థిని మాలోత్ నవత, క్యాంపస్ మహిళ ఇంజనీరింగ్ కాలేజీ నుంచి బిటెక్ ఈసీఈ విద్యార్థిని మడిపోజు తేజశ్రీ ఉన్నారు. ఈనెల 20న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం విద్యాదినోత్సవ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య లింబాద్రి, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కార్యదర్శి దేవాసేన సమక్షంలో రాష్ట్రవిద్యా శాఖమంత్రి సబితా ఇందిరా రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్ నగదు పారితోషికం ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున చెక్కు అందుకున్నట్లు వారు తెలిపారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విద్యార్థినిలు అభినందించారు.

## పింగళి మహిళా కళాశాలలో అమరవీరుల స్మారక దినోత్సవ వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త :



హన్మకొండలోని పింగళి మహిళ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం అమరవీరుల స్మారక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ.బత్తిని చంద్రమౌళి అధ్యక్షత వహించి తెలంగాణ కోసం తమ ప్రాణాలను ఇచ్చినటువంటి విద్యార్థుల గురించి ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి అధ్యక్షత వహించిన నాయకులు ముఖనయంగా చంద్రశేఖర్‌రావు, ఇతరులు మేధావులు అయిన ప్రొ.జయశంకర్, ప్రొ.కోదండరాం, ప్రముఖ కవి కాళోజీ నారాయణరావు గురించి మలిదశ తెలంగాణ ఉద్యమం గురించి ప్రసంగించారు. సమావేశంలో కళాశాల చరిత్ర విభాగాధిపతి డాక్టర్ బి.సుమలత, కళ్యాశాలవైస్ ప్రిన్సిపాల్ డా.జి.సుహాసిని, డా.డి.రామకృష్ణారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.డి.పార్వతి, కళ్యాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి




ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ప్రభుత్వ 13విశ్వ విద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రా క్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి గురువారం తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు జేఏసీ ఆధ్వర్యంలో కేయూలోని యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ ఛైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న 1356మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభు త్వం స్పందించి యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యు లరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కో ఛైర్మన్ జరుపుల చందు లాల్, కో కన్వీనర్ డాక్టర్ బి.అనిల్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ టి.నాగయ్య, డా.మ ధుకం రావు, డా.గడ్డం కృష్ణ, డా.విజయ కుమా ర్, డా.వీణ, డా.రఘువర్ధన్‌రెడ్డి, డా.చం ద్రశేఖ ర్, డా.కల్పన, డా.చీకటి శ్రీని వాస్, స్వప్న, డా.సతీష్‌కుమార్, సంతోష్ పాల్గొన్నారు.

## ఎల్‌బీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కేయూ రిజిస్ట్రార్



ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త : కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ నాల్గవ సెమిస్టర్ పరీక్షలను ఎల్బీ కళాశాలలో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా పరిశీలించారు.

# దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం వృథా

**- టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్**



**నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త**

దశాబ్ధి ఉత్సవాలను పేరుతో ప్రజాధనం వృధా అవుతుందని రాష్ట్ర ప్రభుత్వ అమరవీరుల ఉత్సవాలలో అమరవీరుల ఆత్మ క్షోబిస్తుందని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వరంగల్ రోడ్డులో అమరవీరుల స్థూపం వరకు ర్యలీగా వెళ్లి బిఆర్ఎస్ పార్టీ చేసిన మోసాలకు నిరసనగా సిఎం కేసిఆర్ పదితలలతో ఉన్న దిష్టిబొమ్మను దగ్ధం చేసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పోలీసుల కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట జరగగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరళించిన పోలీసులు అనంతరం టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ ప్రజా ధనాన్ని వృధా చేస్తూ, తెలంగాణ వచ్చి పదేళ్లు పూర్తవక ముందే, ఎలక్షన్లను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ఏర్పడ్డ తొమ్మిదేళ్లకే బిఆర్ఎస్ పార్టీ తన రాజకీయ లబ్ధి కోసం దశాబ్ధి ఉత్సవాలంటూ ఆర్భాటంగా పలు కార్యక్రమాలు చేపట్టింది. ఈ తొమ్మిది ఏండ్ల పాలనలో తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్‌కు ఒరగబెట్టిందేమిలేదన్నారు. తమ 9 యేండ్ల పాలనలో ప్రజలను బిఆర్ఎస్ పార్టీ దగా చేసిందన్నారు. కేజీ టూ పీజీ ఉచిత నిర్బంధ విద్య, ఫీజు రియంబర్స్‌మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ బృతి, పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి, పోడు భూములకు పట్టాలు, రైతు రుణమాఫీ, 12 శాతం ముస్లిం రిజర్వేషన్లు, 12 శాతం గిరిజన రిజర్వేషన్ల పేరుతో ఏ ఒక్క హామి నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, మాజీ వార్డు మెంబర్ ములుకల సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, వేముల సారంగంగౌడ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు చిప్ప నాగ, నాంపెల్లి వెంకటేష్‌గౌడ్, మోటం రవికుమార్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ములుకల మనీష్, ఐదవ వార్డు అధ్యక్షులు పొన్నం నర్సింహారెడ్డి, 14వ వార్డు అధ్యక్షులు మహమ్మద్ బాబా, యూత్ నాయకులు, దేశి సాయికిరణ్, చెన్నబోయిన సాయి, శ్రావణ్‌దాస్ పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## అమరవీరుల త్యాగాలను మరువలేము



**దుగ్గొండి, జూన్ 22, ప్రభాతవార్త**

అమరవీరుల త్యాగాల పలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా తెలంగాణ అమరవీరులకు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతో మంది ఆత్మబలిదానాలు చేసుకున్నారన్నారు. వారి త్యాగ పలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్, బియ్యాల జనార్ధన్‌రావు, కాళోజి నారాయణరావు తెలంగాణ ఏర్పాటు కోసం నిరంతరం కృషి చేశారన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో శ్రీకాంతచారి డిసెంబర్ 3న 2009న పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకోవడంతో ఉద్యమం ఉవ్వెత్తున చలరేగిందన్నారు. యూపిఏ చైర్మన్ సోనియాగాంధీ 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రారంభిస్తున్నామని అధికారికంగా ప్రకటించడం జరిగిందన్నారు. అనంతరం తీర్మాణం ప్రవేశపెట్టాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో సంపత్‌కుమార్, ఎస్ఐ నవీన్‌కుమార్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపిటిసిలు మోర్తాల రాజు, మమత మోహన్, బండి జగన్నాథం, మాలోతు చంద్రునాయక్, మామునూరి సుమన్, కోఆప్షన్ మెంబర్ ఎండి.రజాక్, సీనియర్ అసిస్టెంట్ వీరన్ననాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పదితలల కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

**నెక్కొండ, జూన్ 22, ప్రభాతవార్త**

నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ ఎమెమ్మెల్యే దొంతి మాధవరెడ్డిల ఆదేశాల మేరకు నేడు నెక్కొండ మండల కేంద్రంలో దశాబ్ధి ఉత్సవాల పేరుతో దశాబ్ధి దోపిడిని నిరసిస్తూ నెక్కొండ మండల కేంద్రంలో దశాబ్ధి ఉత్సవాల పేరుతో దశాబ్ధి దోపిడిని నిరసిస్తూ నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసిఆర్ దశకంట దిష్టిబొమ్మను దహనం చేసిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి సభ్యులు డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జి శొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ ఇచ్చిన హామీలన్ని నీటి మూటలయ్యాయని, ముఖ్యంగా ఈ దశాబ్ధ కాలంలో కేసిఆర్ అతని కుటుంబం, బిఆర్ఎస్ నాయకులు తెలంగాణని శతాబ్ధి దోపిడీ చేశారన్నారు. దశాబ్ధి ఉత్సవాల పేరుతో 300 కోట్ల ప్రజాధనాన్ని వృదా చేశారని, కేసిఆర్ ప్రజలకిచ్చిన హామీలైన ఇంటికో ఉద్యోగం నిరుద్యోగ బృతి, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కేజీ టూ పీజీ ఉచిత విద్య, విద్యార్థుల ఫీజురియంబర్స్‌మెంట్, దళితులకు మూడు ఎకరాల భూమి, రుణమాఫీ, ముస్లిం, గిరిజన రిజర్వేషన్ల పెంపు, పోడు భూములకు పట్టాలు, తెలంగాణ అమరవీరులను ఆదుకోవడంలో



పూర్తిగా విఫలమయ్యారన్నారు. రాభోయే ఎన్నికల్లో కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, రాచకొండ రగు, బండి శివకుమార్, మాలోతు రవి, రావుల మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్‌బి 73వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి




**నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త**

అఖిలభారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్‌బి 73వ వార్షికోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం ఏఐఎస్‌బి నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేటలోని భద్రకాళి జూనియర్ కళాశాల వద్ద జరుగు ముఖ్య అతిథిగా ఏఐఎస్‌బి జిల్లా నాయకులు బానోతు పూర్ణచందర్ పాల్గొని మాట్లాడుతూ ఏఐఎఫ్‌బి 1951 జూన్ 25న బెంగాల్ రాష్ట్రంలో ఏర్పడి నేతాజీ ఆలోచన విధానంతో సోషలిజం, శాంతి, అభ్యుదయం అనే నినాదాలతో గత 72 సంవత్సరాలుగా భారత దేశంలో విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందిస్తూ నేతాజి సుభాష్ చంద్రబోస్ కలలు కన్న భారతదేశ నిర్మాణానికై ఉద్యమిస్తూ విద్యారంగ సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తూందని బానోతు పూర్ణచందర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏఐఎస్‌బి శ్రేణులు జూన్ 25న 73వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు, ప్రభుత్వ విద్య సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ ప్రైవేటు విద్యా సంస్థలను ప్రోత్సహిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్థలు సమస్యల నిలయాలుగా తయారయ్యాయని అన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో అధ్యాపక పోస్టులను భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ నాయకులు బానోతు దినేష్, పవన్, నవీన్, కిరణ్ పాల్గొన్నారు.

## 1001 రకం విత్తనాలను పండించకుండా రైతులకు అవగాహన కల్పించాలి

**ఖానాపురం, జూన్ 22, ప్రభాతవార్త**

1001 రకం విత్తనాలను పండించకుండా రైతులకు అవగాహన కల్పించాలని ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్‌కు వినతిపత్రాన్ని అందించారు. వానాకాలం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 1001 విత్తనాలను రైతులు ఎట్టి పరిస్థితుల్లో విత్తరాదని డివిజన్ రైస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇరుకు కొటేశ్వరరావు ఆధ్వర్యంలో చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్‌కి సొసైటి కార్యాలయంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్‌తో కలిసి రైస్‌మిల్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎఫ్‌సిఐ సంస్థ రా రైస్ ధాన్యాన్ని మాత్రమే కొనుగోలుకు అనుమతులు చేపట్టడం వల్ల 1001, 1121, 1153, 1156, 3291 రకం ధాన్యంను రా రైస్ పెట్టడం వల్ల నూకశాతం వస్తుందని, ఇందులో ప్రధానంగా 1001 రకం 80 శాతం నూతక శాతం వస్తుందని దీని వల్ల రైస్‌మిల్లు యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారని, కాబట్టి రైతులు ఎట్టి పరిస్థితుల్లో కూడా పైన సూచించిన విత్తనాలను వేయకూడదని కోరారు. ఈ రకం విత్తనాలు పండించినట్లయితే సీఎంఆర్ ధాన్యం సేకరణ విషయంలో రైతులు ఇబ్బదులు పడుతున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు, కోమల భూపాల్‌రావు, తక్కళ్లపెల్లి యుగేంద్రరావు, పాలకుర్తి, శ్రీనివాస్, చింకింది తిరుపతి పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం



**దుగ్గొండి, జూన్ 22, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని బిక్కాజిపల్లి గ్రామంలో గురువారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో ఇబ్బందులు పడకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల కోసం నిధులు మంజూరి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగనబోయిన భాగ్యలక్ష్మి లింగయ్య, ఎంపిటిసి బండి జగన్నాథం, మోర్తాల రాజు, ఉపసర్పంచ్ సతీష్, వార్డుమెంబర్స్ లత, గోపరబోయిన రాజక్క, కోఆప్షన్ మెంబర్, కమలాపురం శంకర్‌రావు, మర్రి చేరాలు, మేరుగు లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

### కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రా సాధనలో అమరుల త్యాగాలు వెలకట్టలేనివని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. అమరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మొదట నివాళులర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అమర వీరుల కుటుంబాల సభ్యులను శాలువాలతో సన్మానించారు. అమరుల త్యాగాల ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దామని, గత 20 రోజులుగా వివిధ శాఖల నుంచి అందుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ఉత్సవాలను నిర్వహించుకున్నామని అన్నారు. జిల్లాలో పర్యాటక ప్రాంతంగా రామప్ప, లక్నవరం, మేడారం, మల్లూరు లక్ష్మీనరసింహ



స్వామి ఆలయ అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా చివరి రోజున తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్న అమరవీరుల కోసం సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. అమరుల కుటుంబానికి రూ. 10 లక్షలు, ఒకరికి ఉద్యోగం ఇచ్చామని గుర్తుచేశారు. ప్రభుత్వ ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించి ప్రవేశపెట్టిందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో రోజుకు 24 గంటల విద్యుత్‌ను అందిస్తుందని, 12 వందల అమరుల త్యాగాలపై తెలంగాణ ఏర్పడిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరుల కుటుంబ సభ్యులు పాల్గొని ప్రభుత్వ పరంగా తాము పొందిన లబ్దిని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్‌లు ఇలా త్రిపాఠి, వై.వి గణేశ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా వైద్యాధికారి డా. అప్పయ్య, జిల్లా ముఖ్య ప్లానింగ్ ఆఫీసర్ ప్రకాశ్, జిల్లా మార్కెట్ అధికారిణి సుచరిత, సివిల్ సప్లై అధికారి అరవింద్ రెడ్డి, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిసిఓ సర్ధార్ సింగ్, వెటర్నరీ అధికారి విజయ్ భాస్కర్, డిపిఓ వెంకయ్య, డిపిఆర్ఓ రఫిక్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అమరుల కుటుంబాలకు ప్రభుత్వం అండ

### త్యాగాలు ప్రజల గుండెల్లో పదిలం

### సంస్మరణ సభలో జడ్పీ చైర్మన్ నాగజ్యోతి

**వెంకటాపూర్, జూన్ 22, ప్రభాతవార్త :** అమరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి త్యాగాలు ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటాయని ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా గురువారం అమరుల సంస్మరణ దినం సందర్భంగా జెడ్పీ కార్యాలయం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మొదటగా అమర జ్యోతి వెలిగించి, అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం అమరుల సంస్మరణ తీర్మానాన్ని ములుగు జడ్పీటీసీ సకినాల భవాని ప్రవేశపెట్టగా ములుగు జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు బలపరచగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ దశాబ్ధి వేడుకల్లో నేడు అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నివాళులర్పించేందుకు హైదరాబాద్ నడి బొడ్డున హుస్సేన్ సాగరతీరంలో నిర్మించిన అమరవీరుల స్మారక చిహ్నంను ముఖ్యమంత్రి కేసిఆర్ నేడు ప్రారంభోత్సవం చేశారని అన్నారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా సిఎం కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిపేలా సాగుతున్న పాలనపై అమరుల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అమరుల కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేసి, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కలిపంచిందని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియాకమకాలతో కూడిన ఉద్యమ ట్యాగ్ లైన్‌ను పరిపూర్ణం చేస్తూ సాగుతుండడంపై నేడు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో అమరువీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక



గోవింద్ నాయక్, జడ్పీటీసీలు సకినాల భవాని, గై రుద్రమ దేవి, తుమ్మల హరిబాబు, పాయం రమణ, నామా కరంచంద్ గాంధీ, కో ఆప్షన్ సభ్యులు వలియాబీ, రియాజర్ మీర్జా, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, జడ్పీ సీఈఓ ప్రసూనా రాణి, డిప్యూటి సీఈఓ రమాదేవి, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అప్పయ్య, ఈఈ పీఆర్ దిలీప్, క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, డిడబ్ల్యూఓ ఇ. ప్రేమలత, డిపిఓ వెంకయ్య, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ తుల రవి, విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జాతీయ రహదారిపై కాంగ్రేస్ పార్టీ ధర్నా

### నాయకుల అరెస్టు పోలీస్ స్టేషన్‌కు తరలింపు

### అక్రమ అరెస్టు లతో పోరాటాలు ఆపలేరు

### కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

**ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :** కేసిఆర్ చేపట్టిన దశాబ్ధి ఉత్సవాలను నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశం మేరకు కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో గురువారం ములుగు జాతీయ రహదారిపై కాంగ్రేస్ పార్టీ శ్రేణులు ధర్నా, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు కాంగ్రేస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ మాట్లాడుతూ దశాబ్ధి ఉత్సవాల పేరుతో కోట్లాది రూపాయల ప్రజా ధనం వృథా చేస్తున్నారని ఆరోపించారు. దళితుకు మూడెకరాల భూమిని ఇవ్వలేదని, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎటుపాయే, పేదలకు ఏమి చేశారని దశాబ్ధి ఉత్సవాలు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రేస్ ప్రభుత ్వం పోడు భూములకు పట్టాలిస్తే, కేసిఆర్ ప్రభుత్వం హరితహారం పేరుతో పేదల భూములను గుంజుకుంటుందని తెలిపారు. అక్రమ అరెస్టుల పేరుతో పోరాటాలు ఆపలేరని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని కేజీ టూ పీజీ ఉచిత విద్య, రైతు రుణమాఫీ చేయలేదని తెలిపారు. రైతులు పండించిన ధాన్యం క్వింటాలకు 5 నుండి 10 కిలోల వరకు మిల్లర్లు కటింగ్ చేసి దోపిడి చేస్తే ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ పాలన వస్తే ఏక కాలంలో రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ



చేస్తామని, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని, ధరణి పోర్టల్ రద్దు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, కిసాన్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ములుగు మండల పార్టీ అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## అమర వీరుల ఆశయాలను కొనసాగిద్దాం



**ఏటూర్‌నాగారం, జూన్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు, అభివృద్ధి మరియు శ్రేయస్సు కోసం తమ జీవితాలను త్యాగం చేసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని ఐటిడీఏ పీవో అంకిత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల చివరి రోజు గురువారం మండల కేంద్రంలో అమర వీరుల స్థూపంల వద్ద సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలో పీఓ అంకిత్ కొమరం భీం విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

### సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి ఆధ్వర్యంలో ...

అమర వీరులను స్మరించుకుంటూ మండల కేంద్రంలోని పలు వీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలోని అమర వీరుల స్థూపం వద్ద పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రాంమ్మూర్తి మాట్లాడుతూ అమర వీరలు త్యాగాల ఫలితంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిపదంలో ముందుకు సాగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అమరుల త్యాగాలు మరువలేనివని, వారి త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని వారి ఆశయ సాధన కోసం కృషి చేద్దామని అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వారి త్యాగాలను స్మరిస్తూ సంస్మరణ దినోత్సోవాన్ని జరుపుకోవడం జరిగిందన్నారు. అలాగే స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలలో భాగగా అమర వీరుల సంస్మరణ దినోత్సవంను నిర్వహించుకొని అమర వీరులకు ఘన నివాళులు అర్పించి రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అమరవీరులు త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయ సాదన కోసం కృషి చేద్దామని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, డీడి పోచం,ఏవో దామోదర స్వామి, ఎంపిడిఓ కుమార్, తహసీల్దార్ వీరస్వామి, జిల్లా రైతు బంధు అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, వైస్ ఎంపిపి తుమ్మ సంజీవరెడ్డి, ఎంపీటీసీలు అల్లి సుమలత శ్రీనివాస్, గుడ్ల శ్రీలత దేవేందర్, కుమ్మరి స్వప్న చంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి అశోక్, వార్డు మెంబర్లు అశ్విని, రంజిత్, మానస, మల్లమ్మ, కో ఆప్షన్ సభ్యులు కాత యాదగిరి, బిల్ కలెక్టర్ సర్వ వెంకయ్య, టైపిస్టు బిక్షపతి, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్ధిక సాయం అందజేసిన ఎంపీటీసీ



**ఏటూర్‌నాగారం, జూన్ 22, ప్రభాతవార్త:** మండల కేంద్రం లోని ఆకుల వారి ఘన్‌పూర్‌లో నిరు పేద కుటుంబానికి చెందిన బుర్రి యల్లమ్మ తల్లి మరణించగా, ఆ కుటుంబాన్ని ఎంపిటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్ గురువారం ఆదర్శ యూత్ సభ్యులతో కలిసి పరామర్శించి రూ. 6,600 ఆర్ధిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆదర్శ యూత్ సభ్యులు నీలకంఠం,సారయ్య, రాజేందర్, సమ్మయ్య, రఘు, సతీష్, నాగరాజు, హరీశ్, రాజు, మురళీ, వెంకన్న, బలరామ్, నవీన్, జాని, పుల్లయ్య, సంపత్, గంగ రాజు, నరేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్‌పి బహిరంగ సభను జయప్రదం చేయండి

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్**



గోవిందరావుపేట ప్రభాతవార్త:
దళిత బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఎస్సీ వర్గీకరణ కోసం ఈనెల 24న ఎటురునాగారం మండల కేంద్రంలో నిర్వహించే ఎంఎస్‌పి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కోటగడ్డ గ్రామంలో ఎంఎస్పి మండల ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు అధ్యక్షతన చలో ఎటూరునాగారం కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బుర్రి సతీష్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ ఈ మహాసభకు ముఖ్యఅతిధిగా హాజరవుతున్నారని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం సుదీర్ఘ కాలంగా నడిపిస్తున్న ఉద్యమం కీలక దశకు చేరుకుందని అన్నారు. బీజేపీ ఉన్నత నాయకులు చొరవ తీసుకొని పార్లమెంటులో బిల్లు పెడితే సరిపోతుందని అన్నారు. కానీ గత తొమ్మిది ఏండ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ మాటలతో కాలం గడుపుతున్నారే తప్ప ఆచరణలో చిత్తశుద్ధి చూపడం లేదని అన్నారు. పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీలన్ని ఎస్సీ వర్గీకరణకు మంద్దతు తెలిపాయి. కనుక కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత రోడ్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేవంఆరు. ఎస్సీ వర్గీకరణ కీలక దశకు చేరకున్న ఈ సమయంఅలో మాదిగలు రాజకీయాలకు అతీతంగా ఐక్యమత్యంతో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ములుగు జిల్లా అన్ని మండలాల నుంచి అన్ని విభాగల నాయకలు, విద్యార్థులు, యువకులు వేలాదిగా తరలించి మహాసభను విజయవంతం చేయాలని, ముఖ్యంగా ఉద్యోగులు తప్పకుండా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా కన్వీనర్ పుల్లూరి కరుణాకర్, ఎంఎస్పి తాడ్వాయి మండలం ఇంచార్జ్ గజ్జల ప్రసాద్, ఎంఎస్‌ఎఫ్ ములుగు జిల్లా కన్వీనర్ వాసంపెల్లి చైతన్య, కుటుంబ రావు, గ్రామ పదెద్దఉ, గ్రామ నాయకలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నేతలు



తాడ్వాయి ప్రభాతవార్త:
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలలో భాగం గా చివరి రోజైన తెలంగాణ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తాడ్వాయి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండు గుల మల్లయ్య ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొంది వాణిశ్రీ, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొర్నిబెల్లి శివయ్య, ఆత్మకమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య, ములుగు జిల్లా యూత్ కమిటీ ఉపాధ్యక్షుడు ద్యాగల సలెండర్, తాడ్వాయి ఉపసర్పంచ్ అలేటి ఇంద్రారెడ్డి, కామారమ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొర్నిబెల్లి శేషగిరి, బండారి చంద్రయ్య, సాంబయ్య, గంగరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరు

**-తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్**

తాడ్వాయి ప్రభాతవార్త:
తాడ్వాయి మండల కేంద్రంలో గురువారం టీపీసీసీ రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క, ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్‌ల సూచనల మేరకు, తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు చేయడం వల్ల ప్రజాధనాన్ని దుర్వినియోగపరుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసిన తాడ్వాయి పోలీసులు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు అరెస్టులు చేయడం సరియైనది కాదు అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేదా? అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, మాజీ చైర్మన్ పాక సాంబయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోల తిరుపతి, జిల్లా సీనియర్ నాయకులు అరెం లచ్చుపటేల్, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, మహిళ కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెబోయిన సృజన, ఏటూరు నాగారం బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ధిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తండాలో క్షుద్రాపూజలు

**-భయాందోళనలో కుటుంబసభ్యులు**



ఏటూరు నాగారం రూరల్ ప్రభాతవార్త:
ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని కోయాగూడెం ఎల్లపూర్ పంచాయతీ లంబాడీగూడెం గ్రామంలో బోట పోపాని అనే మహిళ నూతనంగా నిర్మిస్తున్న ఇంటి ఆవరణలో గొర్రె తలను నరికి ఇంటి ముందు భాగంలో పెట్టి క్షుద్ర పూజలు చేసిన గుర్తు తెలియని వ్యక్తులు. భయాందోళన కుటుంబ సభ్యులు, ఈ పనికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కోరారు.

## వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో లక్ష్మీపురం

గోవిందరావుపేట ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పసర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ సెమి ఫైనల్, ఫైనల్స్ గురువారం గోవిందరావులోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఇందులో లక్ష్మీపురం, ఇప్పలగడ్డ టీమ్‌లు ఫైనల్ చేరుకోగా లక్ష్మీపురం టీం విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఇప్పలగడ్డ టీం రెండవ స్థానంలో ఉంది. కాగా గెలిచిన టీంలకు ప్రథమ బహుమతిగా రూ.5వేలు, ద్వితీయ బహుమతిగా రూ.3వేలు ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగింది. ఈ బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ సిహెచ్.కరుణాకర్‌రావు, ఉపసర్పంచ్ అల్లంనేని హనుమంతరావు, చింత క్రాంతి, పీఈటీ ఆదినారాయణ పాల్గొన్నారు.



## మహాజన సంపర్క్ అభియాన్ ఇంటింటా ప్రచారం

**తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే**

**బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్**



వెంకటాపూర్, జూన్ 22, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని వెంకటాపూర్ మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ అన్నారు. మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతి గ్రామంలో బిజెపి కార్యకర్తలు గురువారం ఇంటింటికి తిరుగుతూ ప్రధాన మంత్రి నరేంద్రమేడీ 9 ఏళ్ల పాలన, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నల్లగుంట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జవహర్ లాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ నియంతృత్వ పాలన కొనసాగుతుందని, ధనిక రాష్ట్రంను అప్పుల రాష్ట్రంగా మారిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని, రోజుకో మాట చెబుతూ ప్రజలను మభ్యపెట్టడం తప్పా కేసిఆర్ చేసిందేమి లేదని అన్నారు. దేశంలో నరేంద్రమోడీ పాలన ప్రపంచ దేశాలకు ఆదర్శనీయమని, ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన ప్రజలు మోడీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. బిజెపి పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త ఒక సైనికుని వలే పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గువ్వ శరత్, తంగళ్లపల్లి శ్రీధర్, కిరణ్, దాసరి శ్రీను, కాసార్ల రమేష్, రూప్ సింగ్, రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

**మండల వ్యవసాయాధికారిణి కళ్యాణి**

వెంకటాపూర్, జూన్ 22, ప్రభాతవార్త : అధిక ధరలకు విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారిణి కళ్యాణి అన్నారు. మండలంలో గురువారం విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విత్తనాల దుకాణాల్లో రిజిష్టర్లను, రసీదు పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి, వరి విత్తనాలను అధిక ధరలకు అమ్మవద్దని, నకిలీ విత్తనాలు అమ్మరాదని అన్నారు. రైతులు తప్పని సరిగా లైసెన్స్ కలిగిన డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, రశీదు తీసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా ధరల పట్టికను సూచిక బోర్డుపై ప్రతి రోజు పాటించాలని, ఎవరైన నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

## ఈతకు వెళ్ళి బాలుడు మృతి

గోవిందరావుపేట, ప్రభాతవార్త :
గోవిందరావుపేట మండలంలోని గాంధీనగర్ గ్రామంలో పక్కనే ఉన్న ఎర్రగుంటకు ఈతకు వెళ్ళి ఐదవ తరగతి చదివే విద్యార్థి మృతిచెందాడు. మాలోత్ రాహూల్ అనే విద్యార్థి మృతిచెందాడు. గురువారం స్కూల్‌కు వెళ్ళి సాయంత్రం 4 గంటల సమయంలో ఈతకు వెళ్ళి మృతి చెందినట్లుగా గాంధీనగర్ గ్రామస్తులు తెలిపారు. చనిపోయిన విద్యార్థి తల్లిదండ్రులు పేర్లు మాలోత్ చందు, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ సాధనలో సిద్ధార్ధ స్కూల్‌కు తిరుగులేదు

గోవిందరావుపేట, ప్రభాతవార్త :
నవోదయ పాఠశాల సీట్ల సాధనలో సిద్దార్ధ పాఠశాలకు తిరుగులేదని రుజువు చేశారు. గురువారం మండలంలోని పసరా గ్రామంలో సిద్దార్ధ ఉతన్న పాఠశాలలో 12 మంది విద్యార్థులు నవోదయకు ఎంపిక కావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రామకిషోర్ మాట్లాడుతూ .. పాఠశాల నుండి 12 మంది విద్యార్థులు నవోదయకు శిక్షణ పొందగా పూర్తి స్థాయిలో 12 మందికి నవోదయ సీట్లను సంపాదించారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. గతంలో కూడా నవోదయ సీట్లను సంపాదించి సిద్దార్ధ హై స్కూల్ మండలం నుండి ముందు వరుసలో ఉంది.

# బెటాలియన్‌లో దశాబ్ది ఉత్సవాలు

**హాజరైన కమాండెంట్ సింధు శర్మ**

**మామునూర్ జూన్22 ప్రభాతవార్త:**
ఖిలా వరంగల్ మండలంలోని నాలుగవ బెటాలియన్ మామునూర్ పోలీస్ స్టేషన్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవం సంధర్బంగా అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్మక్రమానికి ముఖ్య అతిదిగా నాలుగో బెటాలియన్ కమాండెంట్ సింధు శర్మ ఐపిఎస్ పాల్గొని తెలంగాణ అమరవీరులకు రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం అమరుల త్యాగాలను గొప్పతనాన్ని ప్రస్తావించి వారి ఉటుంబాలకు సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. బెటాలియన్ అధికారులు అమరవీరులు కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండంట్ జయరాం, రాంబాబు, యూనిట్ మెడికల్ ఆఫీసర్ డా.విజయ్ కుమార్, ఆర్‌ఐలు శోభన్. పురుషోత్తం రెడ్డి, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు ఎవిఎన్ రెడ్డి నాగేశ్వర్ రావు, రాజ్ కుమార్, అశోక్, ధయాశీల్, అధికారుల ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి బిజెపి సంక్షేమ పథకాల ప్రచారం

**ప్రతి ఇంటిపై బిజెపి జెండా ఎగురవేయాలి**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**



**వరంగల్ జూన్22 ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ కేంద్రం రాష్ట్ర ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజవర్గంలో 40వ డివిజన్ అధ్యక్షులు డివిజన్ మాచర్ల చిన్నారావు కాంటెస్ట్ కార్పొరేటర్ మాచర్ల ధీనదయాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా డివిజన్‌లోని ఉర్సు బొడ్రాయి, శివాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో ఎన్నో దేశానికి రాష్ట్రాలకు అభివృద్ధి చెందే సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. నరేంద్రమోడీ పాలనకు మద్దతుగా ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ 9090902024 నంబర్‌కు మిస్‌కాల్ ఇప్పించి కేంద్రం పథకలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా 3కోట్ల పేదలకు పక్కా ఇండ్లను, 11.8కోట్ల గృహాలకు నల్లా నీరు, వందశాతం గృహాలకు కరెంట్, 48.3కోట్ల జన్ దన్ ఖాతాలను, ప్రధానమంత్రి స్వనిధి యోజన పథకం ద్వారా 34లక్షల మందికి వీధి వ్యాపార రుణాలను, ప్రధాన మంత్రి కిసాన్ యోజన, ఫసల్ భీమా, కిసాన్ క్రెడిట్ కార్డ్, నారీ నారాయణీ మహిళ సాదికారిత, ప్రదాన మంత్రి ఉజ్వల యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, స్టాండ్ ఆఫ్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, కరోన టీకా డోస్ ఇలా ప్రతి కుటుంబానికి పేదలకు అన్ని వర్గాలకు ఏదోఒక రకంగా లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుసుమ శ్రీనివాస్, బైరి నాగరాజు, మామిడాల శ్యాం, మసాల శ్రీను, అంకం కోటయ్య, చిప్ప నాగరాజు, ఆవునూరి లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాల పేరుతో ప్రజలను దగా చేస్తున్న బిఆర్ఎస్

**మహబూబాబాద్, జూన్22, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల పేరుతో ప్రజలను దగా చేస్తున్నారని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మురళీనాయక్ విమర్శించారు. గురువారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇంచార్జ్ అయూబ్ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చంద్‌రెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గ నాయకులు మురళీనాయక్ నాయకులు కార్యకర్తలతో కలసి పార్టీ కార్యాలయం నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహశీల్దారుకు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా మురళీనాయక్ మాట్లాడుతూ.. దశాబ్ధి ఉత్సవాల పేరుతో ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమస్యల గురించి నిలదీస్తే కేసులు పెట్టి పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుకుంటు నానా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. పేరుకు ప్రజాకార్యక్రమం అని చెప్పుకుంటూ పార్టీ కార్యక్రమంలాగా వ్యవహరిస్తున్నారని ప్రజల కోసం కేటాయించిన నిధులను దుర్వినియోగం చేస్తూన్నారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన కేజి టు పిజి ఉచిత విద్య, ఫిజు రియంబర్స్‌మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగభృతి, పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి, రైతు రుణమాఫి, పొడుభూములకు పట్టాలు అంటే అనేక హామీలు ఇచ్చి ఇంత వరకు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, రాబోయేది పెదల పార్టీ కాంగ్రెస్ అని, ఎందరో అమరుల త్యాగాల వల్ల వచ్చిన తెలంగాణను రక్షించుకునే బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, దస్రునాయక్, జిల్లా మహిళ అధ్యక్షురాలు నునావత్ రాధ, మాజీ వార్డు కౌన్సిలర్ చలమల నారాయణ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖలీల్, దిలీప్, ఎస్టిసెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌నాయక్, నిరుటి సురేష్, పట్టణ అధ్యక్షుడు పోతురాజు, మండలపార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి, మహేందర్, కౌన్సిలర్ కోడి శ్రీను, భూక్య సునితరవి, గంధసిరి శ్రావణ్, స్వర్ణలత, చిట్టి వెంకన్న, రంగన్న, శివకుమార్, చరణ్, భాస్కర్, సాయితేజ, కమలేందర్, సురేష్‌నాయక్, మధు, అశోక్, సురేష్, శ్రీనివాస్, బాబురావు, ఉపేందర్, ఇంద్రరెడ్డి, లింగస్వామి, సుదర్శన్, పాపయ్య, వీరస్వామి, శివ, బాలాజీ, రవీందర్, అమీర్, వెంకన్న, రమేష్, మురళి, వెంకన్న, రాకేష్, మహేందర్, కార్తీక్, చంటి, అనిల్, బాల, భాస్కర్, విష్ణు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.









# అనాధికార ఓటర్ల జాబితాను తొలగించాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**



**వరంగల్ జూన్22 ప్రభాతవార్త:**
గ్రేటర్ వరంగల్ నగరంలోని నకిలి అనాధికార ఓటర్ల జాబితాను తోలగించాలని గురువారం మండల తహశీల్దార్‌ను వరంగల్ జిల్లా ఐటి షోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అండజేశారు. అనంతరం ఈ కార్యక్రమానకి ముఖ్య అతిదిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నకిలీ ఓటర్లు బదిలీపై ఇతరత్రా కారణాల వలన వెల్లిపోయిన వారి ఓటర్లను వెంటనే తొలగించాలని అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 36వ డివిజన్ 150వ బూత్‌లో సుమారు 200 ఓట్లు ఇంటి నెంబర్ లేకుండా చిన్న పోచమ్మ గుడి పేరుతో ఉన్నాయని ఇలా నగరంలో ఎన్నో ఉంటాయని వాటిని వెంటనే తొలగించాలని అన్నారు. నూతనంగా ఓటర్లు నమోదు చేసుకున్నవారిని కొత్తగా డివిజన్‌కు వచ్చిని వారి ఓటర్లను నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏదో ఒక దివిజన్ కాకుండా ఖిలా వరంగల్ మండల పరిధిలో ప్రత్యేక క్యాంపు నిర్వహించి ఓటర్ల జాబితాను సరిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ అధ్యక్షులు మాచర్ల రవిందర్, వరంగల్ జిల్లా నాయకులు చిలువేరు రవిందర్, నర్సింగం, సాగర్, కుసుమ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాఇంటి స్థలాలు మాకే చెందాలి



**ఎల్కతుర్తి జూన్22 ప్రభాతవార్త:**
మండలంలోని ఇందిరానగర్‌లో ఉన్న ప్రభుత్వం 1979ల ఏర్పాటు చేసిన ఇళ్ల స్థలాలను అప్పటి ప్రభుత్వం ధళితులకు ఇవ్వగా ఆ ఇల్ల స్థలాలపై ముల్కనూర్ గ్రామానికి చెందిన జయంతి రావు అనే వ్యక్తితోపాటు మండల గ్రామానకి చెందిన డా.దేవేందర్ రెడ్డి జయంత్ రావుకు ప్రధనా శిశ్యుడుగా భావిస్తారు. ఇతనిని గత నాలుగు రోజులుగా కొందరు వ్యక్తులు మాదిగల పేరుతో మధ్యం సేవిస్తూ మాదిగలను కులం పేరుతో దూషించడంతో స్టేషన్లో పిర్యాదు చేయడం జరిగింది. గురువారం స్థానికి ఎస్సై ట్రైనర్ ఐపిఎస్ అధికారి అంకిత్ సేకవర్ తో ఘటనా స్థలానికి చేరుకోని ఇరుపక్షాల వారి వాదోపవాదాలు విన్న అనంతరం పోలీసులు వెల్లి పోయారు. ఆ తర్వాత జయంత్ రావుతో పాటు ఆయన అనుచరులను బాదితులు గెరావ్ చేయగా కొంతమంది గ్రామస్థులు జోక్యం చేసుకుని వారిని విడిపించి నట్లు తెలిపారు.

# తెలంగాణ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

**- ఘనంగా తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



తెలంగాణలో అమరవీరుల పాత్ర కీలకమైనదని వారి ప్రాణత్యాగాలు వెలకట్టలేనివని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాలలో భాగంగా తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్స వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో అమరవీరుల పాత్ర కీలకమైనదని వారి ప్రాణత్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. గత 22రోజులుగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాలలో భాగంగా ప్రతీరోజు ఒక కార్యక్రమాన్ని తీసుకుని ఘనంగా పండుగ వాతావరణంలో ఆ కార్యక్రమాలను విజయవంతం చేశామని ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి దేశానికి ఆదర్శప్రాయంగా ఉందని అన్నారు. తెలంగాణ రాకముందుకు వచ్చిన తరువాత తేడాలను వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించామని అన్నారు. అమరులను స్మరించుకుంటు వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గృహలక్ష్మీ దళితబంధు, బీసీ రునాలు తదితర పథకాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముందుకు ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఇబ్బందులకు గురయ్యామని, నీళ్ల నిధులు, నియామకాలలో తీవ్ర అన్యాయం జరిగిందని గుర్తుచేశారు. ప్రతీ విషయంలో అణచివేత, కుట్రపూరిత ధోరణితో ఉండేవారని తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమం కోసం ఉద్యోగ సంఘాలు ప్రజా సంఘాలు పాత్రికేయులు అనేకవర్గాల ప్రజలు ఒకతాటిపై ఉద్యమం సకల జనుల సమ్మెచేసి తెలంగాణ సాధించారని ప్రస్తుతం స్వేచ్ఛ వాతావరణంలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాలలో ఉద్యోగులు కూడా ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. అంతకు ముందు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి మౌనం పాటించారు. కార్యక్రమంలో జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్లు ప్రఫుల దేశాయ్, రోహిత్‌సింగ్, డీసీపీ సీతారాం, అమర వీరుల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్థూపం నిర్మాణానికి భూమిపూజ

**- తొలి అమరుడు శ్రీకాంతచారి**

**-ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 22 ప్రభాతవార్త :**

అమరవీరుల సంస్మరణ దినోత్స వం పురస్కరించుకుని అమరవీరుల స్థూపం నిర్మాణ చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో గురువారం డివిజన్‌కేంద్రంలోని రైల్వేగేటు వద్ద ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై అమరవీరుల స్థూపం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థూపం నిర్మాణానికి భూమిపూజ చేసి రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం చేసి కేంద్రప్రభుత్వం మెడలు వంచి శాంతియుత మార్గంలో ప్రజాస్వామ్యబద్ధంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు. తెలంగాణ రాదనే భయంతో శ్రీకాంతచారి తొలి అమరుడయ్యారని పేర్కొన్నారు. అందుకు సీఎం కేసీఆర్ గవర్నర్ కోటాలో శ్రీకాంతచారి తల్లి శంకరమ్మకు ఎమ్మెల్సీ పదవి ప్రకటించడం జరిగిందన్నారు.అమరుల త్యాగాలను మరువ రాదని అన్నారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖగట్టయ్య, సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, గుర్రం రాజు, మార్కెట్



వైస్ చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు కృష్ణారెడ్డి, నాయకులు ఇనుగాల నర్సింహారెడ్డి, తోట సత్యం, గట్టురమేష్, గుర్రం ఏసుబాబు, శంకర్, ఈవో సత్యనారాయణ, పాల్గొన్నారు.

# ఐకేపీ వరిధాన్యం కొనుగోలులో గోల్ మాల్..!

**-రైతుల డబ్బులు కాజేసేందుకు నిర్వాహకుడి యత్నం**

**- అమ్మిన ధాన్యంకంటే డబ్బులు తక్కువ జమకావడంతో రైతుల ఆందోళన**

**- పోలీసుల జోక్యంతో శాంతించిన రైతులు**



**రఘునాథపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :**

మండలంలోని గబ్బెట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు అమ్మిన ధాన్యం కొనుగోలు ఐకేపీ సెంటర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు తాళ్లపల్లి హరిశంకర్ అనే వ్యక్తి కొనుగోలులో గోల్‌మాల్ చేసి సుమారు రెండులక్షల రూపాయలు మోసానికి పాల్పడిన సంఘటన మండలంలో జరిగింది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గబ్బెట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు సిఎ తాళ్లపల్లి హరీష్‌శంకర్ రైతుల వద్దనుంచి ధాన్యం సేకరించి వారికి ఎలాంటి రశీదు ఇవ్వకుండా ఇక్కడే మోసానికి శ్రీకారం చుట్టారు. రైతులు అమ్మిన ధాన్యం కంటే డబ్బులు పదివేలు తక్కువగా బ్యాంకులో జమ అయ్యాయి. దీంతో అనుమానం వచినచన ఓ రైతు మండలకేంద్రంలోని కావేరి రైస్‌మిల్ వద్దకు చేరుకుని అతనికి జరిగిన అన్యాయాన్ని రైస్‌మిల్‌యజమానికి తెలుపగా స్పందించిన యజమాని గబ్బెట గ్రామం వారు పంపిన వరిధాన్యం ట్రాక్‌షీట్‌ను అందించారు. ఐతే ఇక్కడే అసలు కథ మొదలైంది గబ్బెట గ్రామానికి చెందిన తాళ్లపల్లి సోమయ్య ధాన్యం ఏడుబస్తాలు మాత్రమే ఐతే ఐకేపీ కేంద్రం నిర్వాహకుడు అతని పేరు మూడు ట్రాక్ సీట్లలో కలిపి 84బస్తాలుగా అమ్మినట్లుగా నమోదు చేయడం జరిగింది. ఇక్కడే అనుమానం వచ్చిన రైతు గ్రామానికిచెందిన మిగతా రైతులను ఆరా తీయగా వారికి కూడా అమ్మిన దానికంటే ఒకరికి పదిబస్తాలు, ఆరుబస్తాలు ఇలా ప్రతీ రైతు దగ్గరనుంచి కటిచేసి మోసానికి పాల్పడిన విషయం గుర్తించారు. ఓవైపు అమ్మిన ధాన్యంకంటే రైతులకు డబ్బులు తక్కువగా జమ కావడం మరోవైపు ధాన్యం తక్కువగా అమ్మిన రైతుపేర ఎక్కువ ధాన్యం అమ్మినట్లుగా నమోదు చేయడం వెనుక అసలు రహస్యాన్ని రైతులు గుర్తించారు. నిర్వాహకుడు తాళ్లపల్లి హరీష్‌శంకర్ తన తండ్రి సోమయ్య పేర ధాన్యం ఎక్కువగా కొనుగోలు చేసినట్లు రికార్డుల్లో నమోదు చేసి రైతుల డబ్బులు కొట్టేయాలని పన్నాగం పన్నాడు. ఐకేపీ కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు మొత్తం సెంటర్‌నుంచి 12లారీల ధాన్యం బస్తాలు పంపగా మూడు ట్రాక్‌షీట్లలో నమోదైన బస్తాలు మాత్రమే మిగతా 9ట్రాక్ షీట్లలోఎంతెంత నమోదైంది బయటపడాల్సి ఉంది. వెంటనే తేరుకున్న రైతులు కొంగరి యాకయ్య, పాషబోయిన సునీత, చిక్కుడు శంకర్, ఎలక గట్టయ్య, చీమల శ్రీను, రమ, కొండం మల్లేశ్, సత్యనారాయన, అంజయ్యతోపాటు మరో 20మంది బాధిత రైతులు అంత ఏకమై గ్రామంలో ఐకేపీ కేంద్రం నిర్వాహకుడిని అతని తండ్రిని నిలదీసే క్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామ సర్పంచ్ జోక్యంచేసుకుని రైతులతో కలిసి కావేరి రైస్‌మిల్ వద్దకు చేరుకుని రైతులకు జరిగిన మోసాన్ని మిల్లు యజమానికి, బీజేపీ అధికారులకు తెలియచేశారు. కావాలనే ఐకేపీ కేంద్ర నిర్వాహకునితో రైస్‌మిల్లర్లు కుమ్మక్కై ఈ మోసానికి పాల్పడినట్లు రైతులు ఆరోపించారు. రైస్‌మిల్ యజమాని ఎంతకు రాకపోడంతో ఆగ్రహం చెందిన రైతులు హన్మకొండ-హైదరాబాద్ జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. రైతులు ధర్నా చేస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రైస్‌మిల్ యజమానితో పాటు ఐకేపీ అధికారులతో మాట్లాడి రైతుల డబ్బులు వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీసుల జోక్యంతో రైతులు శాంతించారు.




# రామకృష్ణయ్య హత్యవిచారణ జరిపించి కారకులను కఠినంగా శిక్షించాలి

**- మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి**



**జనగామ టౌన్, జూన్ 22 ప్రభాతవార్త :**

పేద ప్రజల పక్షాన పోరాడుతున్న మాజీ ఎంపీడీవో పోచన్నపేట గ్రామవాసి నల్ల రామకృష్ణయ్య అధికార పార్టీ నాయకుల భూదందాలను ఆర్టిఐ కార్యకర్తగా నిజాలు బయటకు తీయడం సహించలేని అధికార పార్టీకి చెందిన నాయకులు హత్య చేయడాన్ని సీపీఐ పార్టీ జనగామ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని సీపీఐ పార్టీ జిల్లా నాయకులు, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం జనగామ సీపీఐ కార్యాలయం గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్‌లో జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బచ్చన్నపేట మండలం గోపాల్‌నగర్ చిన్న రామంచర్లకు సంబంధించిన ప్రభుత్వ భూములలో 174 సర్వేనంబర్‌లో ఇటీవల సీపీఎం పార్టీ పేదలకు ఇళ్లస్థలాలకోసం గుడిసెలు వేయించడ, సహించలేని అధికార పార్టీ నాయకులు స్థానిక పోలీసులు సీపీఎం పార్టీ నాయకులపై కార్యకర్తలపై ప్రజలపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా ఆ భూమిని కూడా ఆర్‌టీపీ ద్వారా మరికొన్ని భూములు బయటకు తీసిన రామకృష్ణయ్యను హత్యచేసేంత దుర్మార్గ స్థాయికి వెళ్లడాన్ని ప్రజలు తీవ్రంగా ఖండించాలన్నారు. ఎక్కడ ప్రభుత్వ భూములు ఉన్నా అక్కడ నియోజకవర్గ స్థాయి నాయకుల నుంచి కిందిస్థాయి నాయకుల వరకు భూములు ఆక్రమించడమే కార్యక్రమంగా పెట్టుకుని అడ్డువస్తున్న వారిపై దాడులకు, దౌర్జన్యాలు, హత్యలు, అక్రమ కేసులకు దిగజారుతున్నారని, ప్రభుత్వం అధికారంలో ఉందని అధికారులు వాస్తవాలు గుర్తించకుండా అధికార పార్టీనాయకులకు కొమ్ముకాయడాన్ని పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రజలను కాపాడాల్సి న పోలీసులు అధికారులు పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో పాతూరి సుగుణమ్మ, ఆదిసాయన్న, ఆకుల శ్రీనివాస్, మంగళంపల్లి జనార్దన్, చొప్పరి సోమయ్య, కావటి యాదగిరి, జువారి రమేష్, గుర్రంమధు, తోట రమేష్, సిహెచ్.మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులు

**కొడకండ్ల, జూన్ 22 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాలలో భాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్స వం సందర్భంగా మండలకేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు, తెలంగాణ ఉద్యమకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పసునూరి మధుసూదన్, రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకన్న, మార్కెట్‌కమిటీ చైర్మన్ పేరం రాము అమరుల త్యాగాలను వృధా కానివ్వమని, అమరుల ఆత్మలు శాంతించే విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేలా ప్రజాసేవకు పునరంకితం అవుతామని అమరవీరుల స్థూపం వద్ద అమరులకు నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి రెండునిముషాలు మౌనం పాటించారు. రాష్ట్ర అవతరణ కోసం ఎంతోమంది యువతీ యువకులు విద్యార్థులు, పౌరుల ఆత్మబలిదానాలు చేసిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి రెండునిముషాల మౌన పాటించి అమరుల సంస్మరణ తీర్మానాలు ప్రవేశపెట్టి తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్‌నాయక్, మండల స్పెషల్ ఆఫీసర్ మదార్, మండల కోఆప్షన్ సభ్యుడు నసీర్, ఎంపీటీసీ కె.విజయలక్ష్మీ, అమరేందర్‌రెడ్డి, ఘంటా శ్రీను, ఉపసర్పంచ్ రమేష్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

# కేసీఆర్ రాష్ట్రానికి పట్టిన రావణాసురుడు..!

**- కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి**

**-టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర**



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 22 ప్రభాతవార్త :**
టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు దశాబ్ధి దగా ఉత్సవాలకు నిరసనగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో క్విజ్‌కాంపిటీషన్ కోఆరినడనేటర్ లకావత్ ధన్వంతి డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ సమీపాన గల అంబేద్కర్ విగ్రహం వద్ద పదితలల కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో సింగపురం ఇందిర మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల పేరుతో టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ నిధులను వెచ్చిస్తూ సొంత పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగ పరుస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేళ్ల కాలంలో సామాన్య ప్రజల కష్టాలను తీర్చకుండా కేవలం సంపన్న వర్గాలకే లబ్ధి చేకూరేలా ప్రభుత్వ పథకాలు అమలుపరుస్తున్నాడని పేర్కొన్నారు. తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ అని మిగులు బడ్జెట్‌తో ఏర్పడ్డ రాష్ట్రాన్ని అప్పులు తెలంగాణగా మార్చి లక్షల కోట్లు కేసీఆర్ తనకుటుంబ ఖజానా నింపుకున్నాడని ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే కేజీ నుంచి పీజీ వరకు ఉచిత నిర్బంధ విద్య విధానాన్ని అమలుచేయాలని, విద్యార్థులకు, కాలేజీలకు బకాయిపడ్డ ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీచేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, పేదవారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని, నిరుపేద దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమిని కేటాయించాలన్నారు. కేసీఆర్ రాష్ట్రానికి పట్టిన రావణాసురుడని రాష్ట్రం బాగుపడాలంటే కేసీఆర్‌ను గద్దె దింపాలని అది కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధిచెందుతుందన్నారు. అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలమీద స్థానిక తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, మండల అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, మాజీ మార్కెట్ డైరెక్టర్ అన్నెబోయిన భిక్షపతి, మండలనాయకులు శ్రీనివాస్, నాగయ్య, వెంకటయ్య, నలిమేల ఏలియా, జీడి రామచంద్రం జిల్లా ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు పట్ల అభినందనలు తెలియచేసిన ఔట్‌సోర్సింగ్ కార్మికులు



**జనగామ, జూన్ 22 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా హరితహారం కార్యక్రమం నిర్వహణలో రాష్ట్రస్థాయి ఎంపికలో జనగామ మున్సిపాలిటీకి మొదటి స్థానం లభించిన సందర్భంగా జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, కమిషనర్ రజిత ఉత్తమ అవార్డు అందుకున్నందున మున్సిపల్ ఔట్ సోర్సింగ్ యూనియన్ కార్మికులు కౌన్సిలర్ల సమక్షంలో వారికి అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో గంధమల్ల మల్లేశ్, తిప్పారపు ప్రసాద్, కొయనయడ వెంకటస్వామి, గడిపె ప్రవీణ్, నాగిళ్ల నాగరాజు, రొడ్డకృష్ణ, ఎల్లేశ్, యాదగిరి, షాడరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 22 ప్రభాతవార్త :**
రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువారం డివిజన్‌కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అమరవీరులకు మౌనం పాటించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ కాళహస్తి మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ, బొజ్జ నర్సింహులు, కెఆర్.ఆమోస్, కొలిశెట్టి రామదాసు, నూకల రామచంద్రరెడ్డి, ఆచార్య జయశంకర్, ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ ఎందరో మహానుభావులు తెలంగాణ ఉద్యమానికి దిశ నిర్దేశం చేశారని పేర్కొన్నారు. ఆనాడు తెలంగాణ సాధనలో 369మంది పోలీసుల తూటాలకు బలయ్యారన్నారు. ఈనాడు కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన సమితిని స్థాపించి కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని తెలిపారు. మలిదశ పోరాటంలో ఎంతోమంది అమరులైనారని పేర్కొన్నారు. వారి త్యాగాలను మననం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సమ్మయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ జయందర్, పీడీ శ్రీనివాస్ డి.శంకర్, ఎం.రవీందర్ ఆనందరావు, నవత, ఉమారాని, సారంగపాణి, హేమాద్రి చారి, సుధాకర్,శ్రీకాంత్,తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి



**దుగ్గొండి, జూన్ 22, ప్రభాతవార్త**
వికలాంగుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని వికలాంగుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు కుమారస్వామి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి ఎంఆర్వో సంపత్‌కుమార్‌కు వికలాంగులు వినతిపత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వికలాంగులకు డబుల్‌బెడ్‌రూమ్‌లు మంజూరి చేసి ఆదుకోవాలన్నారు. సమాజంలో వికలాంగుడిని చిన్నచూపు చూడకుండా చేరదీసి మనోధైర్యం కల్పించాలన్నారు. అర్హులైన వికలాంగుడికి పెన్షన్ మంజూరి చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కక్కెర్ల రాజు, పులి శ్రీధర్, ఎల్లస్వామి, శ్రీను, రవి, రాజిరెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**దుగ్గొండి, జూన్ 22, ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చేయాలని ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నల్లబెల్లి సుదర్శన్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. బిజెపి ప్రభుత్వం ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని అగ్రగామిగా నిలుపుతుందన్నారు. బిజెపిని గ్రామ గ్రామాన బలోపేతం చేసేవిధంగా నిరంతరం సైనికుడిలా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సోనబోయిన రవి, కొలగాని రవి, దోర్నాల భాస్కర్, బొటికె యుగేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**పాలకుర్తి, జూన్ 22 ప్రభాతవార్త :**
దశాబ్ధి ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్‌ప్రభుత్వం నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపడుతున్న కార్యక్రమాలకు నిరసనగా పీసీసీ ఆదేశాల మేరకు గురువారం నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దశకంఠుడి రూపంలో ఉన్న సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసదర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ధి ఉత్సవాల పేరుమీద విచ్చలవిడిగా ప్రజాధనాన్ని వృధా చేస్తు తమ సొంత ప్రచారాలకోసం వాడుకుంటుందని దీనిని అరికట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రభుత్వం నేటికీ పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వలేదని, కొత్తరేషన్‌కార్డులు ఇవ్వలేదని, రుణమాఫీ చేయలేదని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు మంత్రి దయాకర్‌రావును ఓడిస్తారని అన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయన నాయక్, ముత్తినేని సోమేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఆయా మండలాల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కృష్ణమూర్తి, సురేష్‌నాయక్, రామిరెడ్డి, ప్రభాకర్, నాయకులు జలగం కుమార్, భాస్కర్, ప్రభాకర్‌రాజు, మహేందరన, ధరావతన రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట ఎస్ఐ నవీన్‌కుమార్ సస్పెండ్



**బచ్చన్నపేట, జూన్ 22 ప్రభాతవార్త :**
విధుల్లో అలసత్వంతో వ్యవహరించినందుకు బచ్చన్నపేట ఎస్ఐ నవీన్‌కుమార్‌ను సస్పెండ్‌చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనరన ఏవి. రంగనాథ్ ఉత్తర్వులు జారీచేశారు. బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికిచెందిన రిటైర్డు ఎంపీడీవో నల్లా రామకృష్ణయ్య కేసు విషయంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా, పోలీస్ అధికారిగా చేయాల్సిన విధులు చేయకుండా, గతంలో నమోదైన కేసుల్లో దర్యాప్తు, విధుల్లో అలసత్వంతో వ్యవహరించినందుకు ఎస్ఐ నవీన్‌కుమార్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

## రోడ్డుపై విరిగిపడ్డ చెట్టు తొలగించిన పోలీసులు



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 22 ప్రభాతవార్త :**
గురువారం సాయంత్రం వీచిన ఈదురుగాలులకు స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివునిపల్లి గ్రామంలోని సిరిపురం గార్డెన్ వద్ద రోడ్డుపై పెద్ద తుమ్మచెట్టు విరిగిపడింది. దీంతో ప్రయాణీకులకు అంతరాయం ఏర్పడడంతో సమాచారం తెలుసుకున్న సీఐ అల్లె రాఘవేందర్ ఆదేశాల మేరకు ఎస్ఐ శ్రావణ్‌కుమార్‌గౌడ్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. కట్టర్లను పిలిపించి మిషన్లతో చెట్టును కట్‌చేయించి రోడ్డుపై నుంచి తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు. దీంతో ప్రయాణీకులు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుర్రం రోజు, పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ మగ్దుం, ఖాజా, కానిస్టేబుల్ మోహన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

*భూపాలపల్లి, జూన్22, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరుల ఆశయాల సాధనకు మనమంతా కృషి చేయాలని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల చివరి రోజు సందర్భంగా గురువారం భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద అమరుల స్థూపం వద్ద పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 ఏళ్లు కాగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుంజలో ఉందని అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వివిధ శాఖల ద్వారా దేశానికి ఆదర్శంగా రాష్ట్రంలో జరుగుతున్న పాలనను వివరించామని, అన్ని రంగాల్లో గణనీయంగా అభివృద్ధి సాధించామని పేర్కొన్నారు. అమరులను ప్రజలంతా శాశ్వతంగా స్మరించుకునేవిధంగా సీఎం కేసిఆర్ హైదరాబాద్‌లో స్మారక స్తూపంను నిర్మించి పర్యాటక కేంద్రంగా తయారు చేయటం జరిగిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలకు చెందిన వారు ఉద్యమాలు చేపట్టి తెలంగాణ ఆకాంక్షను చాటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంను సాధించుకోవటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు ఘన సన్మానం

*టేకుమట్ల, జూన్ 22, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల రెండవ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా టేకుమట్ల మండల కేంద్రం కేజీబీవీ ఈ నెల 20వ తేదీన నిర్వహించిన విద్య దినోత్సవం సందర్భంగాలో జరిగిన తెలంగాణ విద్యా దినోత్సవ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల రాఘవరెడ్డిపేటకు చెందిన నాలుగో తరగతి విద్యార్థి చిలుక శశికుమార్ అల్లూరి సీతారామరాజు వేషధారణలో ఏకపాత్రాభినయం చేశాడు. అందుకుగానను చిలుక శశికుమార్ వేదిక పై ఉన్న కలెక్టర్ భవేష్ మిశ్ర ‘ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ’ అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి మధుర మహేందర్‌రెడ్డి, జెడ్పిహెచ్ఎస్ రాఘవరెడ్డిపేట ప్రధానోపాధ్యాయులు బిట్ల వేణు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగిశెట్టి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు గోవింద ప్రకాశం, వరప్రసాద్, సతీష్, రమేష్, అంగన్‌వాడీ టీచర్లు కొ ం్డ్ర నిర్మల, వంగ వనమాల, వినోద రాజేశ్వరి, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గోని విద్యార్థిని అభినందించారు.

## సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

*భూపాలపల్లిరూరల్, జూన్22, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం సీఎం కేసిఆర్ దిష్టిబొమ్మను కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో దగ్ధం చేశారు. కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నుండి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్దకు ర్యాలీ నిర్వహించిన అనంతరం భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు ఆద్వర్యంలో దశాబ్ధి పరిపాలన దశకంఠ కేసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు ఇస్లావత్ దేవన్, టీపీసీసీ మెంబర్ చల్లూరి మధు, నాయకులు పోరిక సమ్మయ్య నాయక్, గుమ్మడి శ్రీదేవి, బట్టు కర్ణాకర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, సుంకరిరామచంద్రయ్య, పిప్పాల రాజేందర్, జోగ బుచ్చయ్య, బుర్ర కోమురయ్య, పోలినేని లింగారావు, తోట సంతోష్, గురుజాల రవి, ఉడుత మహేందర్, తోట రంజిత్, పృద్వీ, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ప్రేమ్‌నగర్‌లో వైద్య శిబిరం

*మహాముత్తారం, జూన్ 22, ప్రభాతవార్త*

మండలంలోని ప్రేమ్‌నగర్ గ్రామంలో వైద్య శిభిరంను గురువారం నిర్వహించారు. గ్రామంలోని 25మందికి మలేరియా పరీక్షలు, 22మందికి రక్త పూతల పరీక్షలు చేసినట్లు తెలిపారు. మొత్తం 60మందికి గాను వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక వైద్యులు డాక్టర్ సందీప్, ఎపిడమిక్ టీం సభ్యులు పరమేష్, సతీష్, హెల్త్ అసిస్టెంట్ రవీందర్, ల్యాబ్ టెక్నిషియన్ సాగర్, ఏఎన్ఎం సులోచన, ఆశా వర్కర్ సుజాత పాల్గొన్నారు.

## ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన కేసిఆర్

**-బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి**

**-బిజెపి పథకాలపై కాటారంలో ఇంటింటా ప్రచారం**

*కాటారం, జూన్ 22, ప్రభాతవార్త*



బిజేపి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పరిపాలనను ప్రతి గడపగడపకు తెలియజేయడం జరుగుతుందని బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన విజయవంతంగా 9సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా మంథని నియోజకవర్గం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని బూత్ నంబర్ 150లో గడప గడపకు ప్రచారంను బూత్ అధ్యక్షుడు గంట మహేష్ ఆధ్వర్యంలో బూత్ కమిటీ మండల నాయకులు గడపగడపకు తిరుగుతూ బిజేపి పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రధాని మోడీ సుపరిపాలన 9సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికి తిరుగుతూ మోడి పాలన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. కేసిఆర్ పాలనలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేశాడని విమర్శించారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బిజేపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. కేంద్రంలో మళ్లీ బిజేపిదే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, సీనీయర్ నాయకులు పూసాల రాజేంద్ర ప్రసాద్, ఉడుముల వెంకట్ రెడ్డి, బొంతల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పంకెనలో 800లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

*పలిమెల, జూన్ 22, ప్రభాతవార్త*

మండలంలోని పంకెన గ్రమాంలో గురువారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు పలిమెల ఎస్ఐ-2 శివ కుమార్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు గుగుంబా స్థావరాలపై దాడులు చేసి 800లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసినట్లు తెలిపారు. 10లీటర్ల గుడుంబాను స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు. అలాగే సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈదాడుల్లో ఎస్ఐ శివ కుమార్‌తో పాటు సివిల్ కానిస్టేబుల్ సమ్మయ్య, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సవాల పేరిట ప్రజాధనం వృధా..

**-కాటారంలో నిరసించిన కాంగ్రెస్ శ్రేణులు**

**-కాటారం కూడలిలో కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం**

*కాటారం, జూన్ 22, ప్రభాతవార్త*



దశాబ్ది ఉత్సవాల పేరిట బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ఆగడాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాటారం మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ప్రధాన కూడలిలలో ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని వృధా చేస్తూ తమ సొంత ప్రచారాల కోసం వాడుకుంటుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హమీలను నెరవేర్చలేని ప్రభుత్వంకు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పబోతున్నారని తెలిపారు. ఈనిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ వొన్న వంశవర్ధన్ రావు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సుగుణ, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న, సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, అజ్మీర రఘురాం నాయక్, ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మహేష్ రవీందర్ రావు, నాయకులు చీమల రాజు, కుంభం రమేష్ రెడ్డి, కొసరి భాస్కర్, దేవునూరి సదానందం, షఫీ, గద్దల రమేష్, గడ్డం కొంరయ్య, కుమ్మరి అశోక్, గడవేని దేవేందర్, కొట్టె ప్రభాకర్, పసుల మొగిలి, రాజునాయక్, ఓంసింగ్, రఘునందన్, కర్క ఉమాశంకర్, మంత్రి నరేష్, మేడిపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగుపల్లిలో అమరవీరుల సంస్మరణ సభ

*మహాముత్తారం, జూన్ 22, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సిద్ధించేందుకు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ సభ ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, విఓ అధ్యక్షులు, రైతుబంధు అధ్యక్షులు, ఎస్ఎంసీ చైర్మన్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



మహబూబాబాద్, జూన్22, (ప్రభాతవార్త)

మండలంలోని అమనగల్ గ్రామం బలరాంతండాలోని కాంగ్రెస్ కార్యకర్త అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళీనాయక్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం చేశారు. పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎవరు కూడా అధైర్యపడొద్దని తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కేలోత్ చంద్రు, కేలోత్ వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ అజ్మీర చంద్రు, వార్డుమెంబర్ గుగులోతు దస్రు, కేలోతు జ్యోతినగేష్, ఇస్లావత్ బలరాం, గుగులోతు శంకర్, రాజు, శంకర్ తదితరులు ఉన్నారు.

## అమరుల త్యాగం మరువలేనిది



కురవి, జూన్22, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులు చేసిన త్యాగం మరువలేనిదని ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్ అన్నారు. గురువారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నుండి అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సరస్వతి, తహశీల్దారు రఫి, సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహారావు, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, ఎంపిటిసి చిన్నం భాస్కర్, మాజీ ఆలయ ఛైర్మన్ బాదావత్ రాజునాయక్, ఎపివో యాకాం బ్రం, ఎపిఎం కిరణ్, ఎంపివో రఘుపతిరెడ్డి, తులిస్యతండా సర్పంచ్ మూడు అరుణశ్రీను, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, ఐకెపి, ఉద్యమకారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

### నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలి

కురవి, జూన్22, (ప్రభాతవార్త)

నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె బాబన్న, మండల కార్యదర్శి మాలోతు ఆలా లు డిమాండ్ చేశారు. గురువారం తహశీల్దారు నకిలీ విత్తన కంపెనీలను అరికట్టాలని ధర్నా నిర్వహించి తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సి, ఎస్టి, బిసిలకు ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలన్నారు. రాష్ట్రంలో నకిలీ విత్తన ఎరువుల వలన రైతాంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. కొత్త కొత్త కంపెనీల పేరుతో రైతులను మోసం చేస్తున్నారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాల ఎరువుల కంపెనీల పేర్లను ప్రకటించి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, బానోతన మోహన్, వెంకన్న, సురేష్, రాంబాబు, బుల్లి, మంగ్య, ఉదయ్ పాల్గొన్నారు.

## పేదలకు ఏం చేశారని దశాబ్ది ఉత్సవాలు

కురవి, జూన్22, (ప్రభాతవార్త)

రాష్ట్రప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు పేదప్రజలకు ఎం చేశారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ డోర్నకల్ నియోజకవర్గ నాయకులు గుగులోతు లాలునాయక్, మండల ప్రధాన కార్యదర్శి శ్యామల శ్రీనివాస్, మండలాల అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, జగదీష్, బిక్కునాయక్‌లు అన్నారు. గురువారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గ బాధ్యులు మాలోతు నెహ్రూనాయక్ ఆదేశాల మేరకు దశాబ్ది ఉత్సవాలను నిరసిస్తూ జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అనేకమంది నిరుపేదలు ఇల్లులేక టార్పలిన్‌లు వేసుకొని నివసిస్తుంటే రాష్ట్రప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామిని కూడా నెరవేర్చలేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర వెంకన్న, ఎంపిటిసి బోడ శ్రీనివాస్, హరిలాల్, వీరభద్రం, అవినాష్, ముత్తిలింగం, ఉమ, రవి, వీరన్న, మాలు, లింగ్య, రాందాస్, బాబు, వినోద్, విష్ణు, లలిత, రవి, కోటి, నవీన్, తరుణ్, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన వేతనాలు చెల్లించాలి



మహబూబాబాద్, జూన్22, (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటి కార్మికులకు పెంచిన వేతనాలు తక్షణమే అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, కాంపెల్లి శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్‌కు మెమోరండం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనం ఇచ్చి ఎక్కువ పని చేయించుకోవడం జరుగుతుందని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా అరకొర వేతనాలు ఇచ్చి పనిచేయించుకోవడం జరుగుతుందన్నారు. అనేక ఆందోళనలు, పోరాటాలు చేయగా రూ.1000 వేతనం పెంచడం జరిగిందని పెంచిన వేతనాలు ఇప్పటివరకు మున్సిపల్ కార్మికులకు ఇవ్వలేదని వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాగితం శ్రీను, పార్నంది కృష్ణ, ఆవుల వీరన్న, పుష్పరాజ్ పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నీరు బయ్యారం చెరువుకు అందించాలి



బయ్యారం, జూన్22, (ప్రభాతవార్త)

రాష్ట్రప్రభుత్వం నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు నీరు బయ్యారం చెరువుకు అందించి చెరువును అభివృద్ధి చెయాలని రైతుసంఘం మండల నాయకులు గౌని ఐలయ్య అన్నారు. గురువారం బస్టాండ్‌సెంటర్‌లో రైతుసంఘం నాయకులు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చెపట్టగా ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్‌నాయకులు రాంచందర్‌నాయక్ సంఘీబావం ప్రకటించారు. ఈ సందర్భంగా గౌని ఐలయ్య మాట్లాడుతూ.. కాకతీయుల నాటి బయ్యారం చెరువును అభివృద్ధికి గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నేటి కేసీఆర్ ప్రభుత్వం రూపాయికూడా ఖర్చుచేయలేదని దుయ్యబట్టారు. 2016లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు నుండి గోదావరి జలాలను రోళ్లపాడు చెరువుకు నీటిని ఎత్తిపోసి అక్కడి నుండి బయ్యారం చెరువుకు గ్రావిటి ద్వారా నీటిని అందిస్తామని శిలాఫలకం వేసి ముఖ్యమంత్రి ఆ పనులను మరిచి బయ్యారం చెరువుకు గోదావరి నీరు రాకుండా రీ డిజైన్‌పేరుతో అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, అధికారులు మార్చివేసి ఈ ప్రాంతంలోని రైతులకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీటిని బయ్యారం చెరువుకు అందించే వరకు దశాలవారి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన దీక్షల్లో కాంగ్రెస్, సిపిఐ ఎంఎల్ రెండు వర్గాలు, టిడిపి, సిపియం, ప్రజాపంథ, ప్రతిఘటన పార్టీల నాయకులు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## కనీస సదుపాయాలు కల్పించని ప్రభుత్వంపై పోరాటం చేయాలి

మహబూబాబాద్, జూన్22, (ప్రభాతవార్త)



గ్రామాల్లో కనీస సదుపాయాలు కల్పించని రాష్ట్రప్రభుత్వంపై పోరాటాలు చేయాలని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గునిగంటి రాజన్న అన్నారు. గురువారం కంబాలపల్లి, గడ్డిగూడెం, దుబ్బతండా తదితర గ్రామాల్లో ఇల్లుఇల్లు తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పల్లెప్రగతి పేరుతో హడావిడి చేయడమే తప్పా కనీస మౌళిక సదుపాయాలు కూడా కల్పించలేదన్నారు. కంబాలపల్లిలో ఎస్సి, ఎస్టి, బిసి కార్పోరేషన్‌ల కింద కొనుగోలు చేసిన భూమి ఇళ్ల స్థలాలు చూపించకుండా యజమానులే అనుభవిస్తున్నారన్నారు. సర్వేనెంబర్ 186కింద రైతులు సంఘటితంగా ప్రభుత్వ సదుపాయాలు అందుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. కంబాలపల్లి నుండి గడ్డిగూడెం వరకు కచ్చారోడ్డుతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే తారురోడ్డు నిర్మించాలన్నారు. సమస్యల పరిష్కారానికి రాబోయే కాలం లో సిపియం దశాలవారి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటీ సభ్యుడు కుర్ర మహేష్, ధరావత్ బాలు, శ్రీను, వార్డు మెంబర్ రామారావు, బిచ్చ, లక్ష్మి, సంధ్య, కిరణ్, ఎల్లమ్మ, ఎలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## గిరిజనులపై దాడులను అరికట్టాలి

మరిపెడ, జూన్22, (ప్రభాతవార్త)



అమాయక గిరిజన యువకులపై దాడి చేసిన తాళ్లపల్లి శ్రీనుపై ఎస్సి,ఎస్టి అట్రాసిటి కేసు నమోదుచేయాలని లేనియెడల ఎస్‌పి కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని బిఎస్పి డోర్నకల్ నియోజకవర్గ మహిళ కన్వీనర్ గుగులోతు పార్వతిరమేష్‌నాయక్ హెచ్చరించారు. గురువారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఆమె మాట్లాడుతూ.. మండలంలోని ఉమ్మడిఎల్లంపేట గ్రామపరిధిలోని సోమ్లతండా గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను అభివృద్ధిపై ప్రశ్నించిన కారణంగా భూక్య వీరన్న, అలాగే భూక్య రమేష్‌లపై అధికారపార్టీ నాయకులు తాళ్లపెల్లి శ్రీను దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీస్‌ల ఎదుటే దాడిచేసినా వారిపై ఇప్పటి వరకు కేసునమోదు చేయకపోవడం బాధాకరం అన్నారు. బిఎస్పి మహిళ విభాగం మండల కన్వీనర్ జినుక సువార్త మీద అక్రమ కేసు పెట్టడంపై దృష్టిపెట్టిన పోలీసులు సోమ్లతండాలో జరిగిన దాడి గురించి ఇంకా ఎందుకు ఎఫ్‌ఐఆర్ నమోదు చేయలేదని ప్రశ్నించారు. సదరు తాళ్లపల్లి శ్రీను నేర చరిత్రపై సమగ్ర విచారణ జరిపి అవసరమైతే రౌడీషీట్ ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను సీఎం చేసి ఉత్తరప్రదేశ్‌లో మాయావతిలాగా గుండాలు, రౌడీలు, మాఫియా మీద ఉక్కుపాదం మోపాలని దానికోసం ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో చట్టానికి లోబడి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రవీణ్‌కుమార్‌లాంటి వ్యక్తులు ముఖ్యమంత్రి అవ్వాలని సబ్బండ వర్గాలు కోరుకుంటున్నాయని, దళిత ముఖ్యమంత్రిని చేయాలన్న కేసీఆర్ కాలను మనం నిజం చేయాలని ప్రతి పార్టీలో ఉన్న బహుజనులు దీనికి సహకరించాలని కోరారు.

## అమరుల త్యాగాలను వృధా చేయెద్దు



మరిపెడ, జూన్22, (ప్రభాతవార్త)

అమరుల త్యాగాలు వృధా కానివ్వొద్దని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వైస్‌ఎంపిపి అశోక్‌రెడ్డితో కలసి అమరవీరుల స్థూపం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపిపి అధ్యక్షతన మండలపరిషత్ పాలకమండలి ప్రత్యేక సమావేశం నిర్వహించి అమరులకు మౌనం పాటించి అమరుల సంస్మరణ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుధాకర్, ఎంపిడివో కేలోతు ధన్‌సింగ్, తహశీల్దారు రాంప్రసాద్, సూపరింటెండెంట్ శేషశైవం, ఎంపిటిసి సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

మరిపెడ, జూన్22, (ప్రభాతవార్త)



దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మున్సిపాలిటికేంద్రంలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. మున్సిపాలిటి కేంద్రంలో ఉపాధిహామి పనులు లేక ప్రజలు వలసలు వెళ్తున్నారని, అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు రాక, దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు, బిసిలకు రూ.లక్ష ఆశ చూపి ఏ ఒక్కటి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. బిసిలకు లక్ష సాయం తేదీని ముగిసినందున వెంటనే దాన్ని పొడిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ అనంత, చారి, సోమన్న, సుభాషిని, జ్యోతి, శశిరేఖ, సుమతి, అనసూయ, లచ్చమ్మ, వజ్రమ్మ, శ్రీదేవి, చైతన్య, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శిపై దాడిచేశారని నిరసన

నెల్లికుదురు, జూన్ 22, ప్రభాతవార్త



మండలంలోని బంజర గ్రామపంచాయతీ కార్యదర్శి దుర్గయ్యపై గురువారం సర్పంచ్ చిర్ర లక్ష్మి భర్త చిర్ర జనార్ధన్‌రెడ్డి అకారణంగా దాడిచేశారని, దాడికి నిరసనగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు ఎంపిడిఓ కార్యాలయం ముందు భైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య మాట్లాడుతూ...దశాబ్ది ఉత్సవాల్లో గురువారం ముగింపు రోజు కార్యక్రమంలో ఉన్న తనకు సర్పంచ్ భర్త ఓ ఫైల్‌పై సంతకం చేయాలని తొందరపెట్టడంతో తాను ఈ కార్యక్రమం ముగిసిన తరువాత చూసి చెద్దామని తెలిపానని, అంతలో అవేశంతో తనపై అక్కడే ఉన్న ఖర్చీలతో దాడికి పాల్పడ్డారని తెలుపుతూ. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశామన్నారు. విషయం తెల్సుకున్న ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, ఎంపిడిఓ శేషాద్రీతోపాటు పలువురు సర్పంచ్‌లు నిరసన కార్యక్రమం వద్దకు చేరుకుని పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడి విషయాన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ....సర్పంచ్ భర్త గౌరవంగా ఏ సమస్య ఉన్నా సామరస్యంగా మాట్లాడల్సింది పోయి, దాడులకు పాల్పడిన విషయాన్ని యూనియన్ పరంగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### పంచాయతీ కార్యదర్శిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం -మాజీ బంజర సర్పంచ్ వెంకట్‌రెడ్డి

సమస్య ఏదైనా నిదానంగా, గౌరవంగా పరిష్కరించుకోవాల్సింది పోయి, గ్రామానికి అధికారి ఐన పంచాయతీ కార్యదర్శిపై దాడిచేయడమనే విషయాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నామని బంజర గ్రామ మాజీ సర్పంచ్ నెలకూర్తి వెంకట్‌రెడ్డి తెలిపారు.

## అమరుల వలనే తెలంగాణ సాధ్యం

ఇనుగుర్తి, జూన్ 22, ప్రభాతవార్త



అమరవీరుల త్యాగాల ఫలితాలు, కేసిఆర్ పట్టుదలతోనే వలనే నేడు తెలంగాణ స్వరాష్ట్ర సాధించుకున్నామని స్థానిక సర్పంచ్ దార్ల రాంమూర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల సంస్మరణ దినోత్సవంను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అబిదలీ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ గుండ్లపెల్లి దేవేందర్, మండల పార్టీ వర్కింగ్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, కారోబార్ మదు, ఏఎన్‌ఎం పున్నం కవితతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అక్రమ పట్టా చేసిన తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

నడికూడ, ప్రభాతవార్త:

తమకు వారసత్వంగా రావలి ్సన వ్యవసాయ భూమిని ప్రభుత్వ నిబందనలు అతిక్రమించి నడికూడ తహశీల్దార్ అక్రమంగా తమ చెల్లిలికి పట్టా చేశాడంటూ హన్మకొండ జిల్లా నడికూడ మండలం వరికోల్ గ్రామానికి చెందిన బత్తుల రఘుపతి, కుమారస్వామిలు ఆరోపించారు. చర్యల కోసం పరకాల పోలీస్టేషన్‌లో తహశీల్దార్‌పై పిర్యాదు చేయడం జరిగిందని మండల కేంద్రంలో విలేకరుల సమక్షంలో తెలిపారు. వారి వివరాల ప్రకారం తమ తండ్రి అయిన బత్తుల మొగిళి సంవత్సరం క్రితం చనిపోయాడు తన పేరు మీద వరికోల్ శివారులో గల సర్వే నం 366బైజి, 346బైబిబై3లో గల ఎకరా ఇరవై గుంటల భూమిని తమ తల్లి బత్తుల భాగ్యమ్మ తమకు తెలియకుండా మా చెల్లిలు అగు దండ్రే మాత్యాలకు పట్టా చేశారని ప్రభుత్వ నిబందనలు ప్రకారం చనిపోయిన వ్యక్తికి సంబందించిన భూమిని పట్టా చేయాలంటే కుటుంబ సభ్యులకు నోటీసు ఇచ్చి, గ్రామంలో విచారణ జరిపి, గ్రామ పంచాయతీలో నోటీసు అంటించి ఎలాంటి అభ్యంతరాలు లేకుంటే ఆ తరా ్వత పట్టా చేయాలని. ఇలాంటి నిబందనలు పాటించకుండా మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నడికూడ తహశీల్దార్ అక్రమంగా మా చెల్లిలికి పట్టా చేశారని తెలిపారు. ఉన్నతాధికారులు తహశీల్దార్‌పై తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వారు మీడియా సమక్షంలో కోరారు.

## నవోదయ ఫలితాల్లో విద్యార్థి ప్రతిభ

తంగళపల్లి, ప్రభాతవార్త :

గురువారం వెల్లడైన నవోదయ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో తంగళపల్లి శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి ప్రతిభ చాటింది. పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న పసుల రాంచర్ 100 మార్కులకు గాను 95 ఆర్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచి నవోదయకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా రాంచరణ్‌ను జిల్లా విద్యాధికారి రమేష్‌తో పాటు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు అభినందించారు.

## అమరుల త్యాగల ఫలితమే తెలంగాణ ఏర్పాటు

నర్సింహులపేట, జూన్ 22, ప్రభాతవార్త



అమరుల త్యాగల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటని హుజురాబాద్ ఎమ్మెల్యే భాజాపా రాష్ట్ర నాయకుల ఈటేల రాజేందర్ అన్నారు. గురువారం మండలంలోని గోల్‌బొడ్కా తండాకు చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు నెహ్రునాయక్ తండ్రి హరిసింగ్ నాయక్ ఇటీవల కాలంలో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఆయన బుధవారం రాత్రి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఉద్యమాలు చేసిన నాయకులకు గానీ, వారి కుటుంబాలను గానీ తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. తెలంగాణ వస్తే మా ఉద్యోగాలు వస్తామని భావించిన యువతను మోసం చేస్తుందన్నారు. కానీ తెలంగాణ ఉద్యమంలో వ్యతిరేఖంగా పనిచేసిన వారు మాత్రం అధికారం అనుభవిస్తున్నారన్నారు. అమరుల స్మతివనం దగ్గర నివాళ్ళర్పించనున్న మంత్రుల్లో ఎందరో అమరుల చావుకు కారణమయ్యారన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు తుల ఉమా, డాక్టర్ నెహ్రునాయక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-ఎస్సై రమాకాంత్

కోనరావుపేట, ప్రభాతవార్త

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, అపరిచితుల వ్యక్తుల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలనీ ఎస్సై రమాకాంత్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగహన కార్యక్రమాన్ని నిర్వహంచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దొంగల బారిన పడకుండా ప్రధాన కూడలిల వద్ద, వ్యాపార దుకాణాల వద్ద సీసీ కెమెరాలను తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజల జీవనం పూర్తిగా ఆన్‌లైన్ సేవల పై ఆధారపడడంతో ఎక్కువగా సైబర్ నేరాలు పెరిగిపోయాయని, వాటి పట్ల ప్రతి ఒక్కరూ అవగహన కల్గి ఉండాలన్నారు. సైబర్ మోసాలకు గురైనా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. బాల్య వివాహలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడంతో పాటు హెల్మెట్ తప్పకుండా ధరించాలన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా అమరుల సంస్మరణ దినోత్సవం

నెల్లికుదురు, జూన్ 22, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం జూన్ 2నుండి నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను మండలంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఉత్సవాల్లో శుక్రవారం అమరవీరుల సంస్మరణ దినోత్సవంను స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి అధ్యక్షన మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహలక్ష్మి పాల్గొని అమరులను స్మరించుకుని ఘన నివాళ్ళర్పించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అమరులకు 2 నిమిషాలు మౌనం పాటించారు. అయా కార్యక్రమాల్లో ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, తహశీల్దార్ యోగీశ్వర్‌రావు, ఎంపిడిఓ శేషాద్రీ, ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, మాజీ ఎంపిపి గోగుల మల్లయ్య, బిఅర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, యాసం రమేష్, కందగట్ల వెంకటేష్, సుధాకర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వివిద గ్రామాల సర్పంచ్‌లతోపాటు అంగన్‌వాడి టీచర్లు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి వెంటే తన ప్రయాణం

నర్సింహులపేట, జూన్ 22, ప్రభాతవార్త



పొంగులేటి వెంటే తన రాజకీయ ప్రయాణం కొనసాగుతుందని మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రణధీర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక సొంతపార్టీ బిఅర్‌ఎస్ నేతలు కేసిఅర్‌కు మాయమాటలు చెప్పి పార్టీకి దూరం చేశారని రాబోవు ఎన్నికల్లో పొంగులేటి సత్తా తెలుస్తుందన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతనార్త:



గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామంలోని పలువురు లబ్దిదారులకు గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ముగ్గురు లబ్దిదారులకు కొత్తపల్లి సింగిల్ విండో అధ్యక్షులు భూపతి సురేందర్ చేతులమీదుగా సీఎం సహాయ చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక కుటుంభానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆపధ్బాందవులుగా ఆదుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవరాజు, బిఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దేవరాజు, సీనియర్ నాయకులు వేముల దేవగౌడ్ , రమేష్, చీమల కిష్టయ్య, దేవయ్యలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# గర్భిణీలకు న్యూట్రీషన్ కిట్ వరం



గూడూరు, జూన్ 22, ప్రభాతవార్త

గర్భిణీలకు ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రీషన్ కిట్ వారికి వరం లాంటిదని డిసిహెచ్ఓ డాక్టర్ వెంకట్రాములు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో చెకప్ చేయించుకునే గర్భిణీలకు ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రిషన్ కిట్స్‌ను భద్రపరచేందుకు గూడూరు సిహెచ్‌సిలో ఏర్పాటు చేసిన గదిని ఎంపిపి సుజాత, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి కాసింతో కలిసి ఆయన గురువారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పది మంది గర్భిణీలకు న్యూట్రీషన్ కిట్స్‌ను పంపిణి చేసారు. ఈ సందర్భంగా డిసిహెచ్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీలు, బాలింతల పట్ల తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ద కారణంగా రాష్ట్రంలో మాతాశిశు మరణాల సంఖ్య చాలా వరకు తగ్గిందని, మరణాలను నియంత్రించడంలో తెలంగాణా రాష్ట్రం దేశంలో మూడవ స్థానంలో ఉందని అన్నారు. మహిళలు గర్భం ధరించి నప్పటి నుండి ప్రసవించే వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో చెకప్ చేయించుకునేందుకు వచ్చే వారికి రెండు పర్యాయాలు న్యూట్రీషన్ కిట్స్ అందజేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లోని మొత్తం 5 పిహెచ్‌సిల పరిధిలో గర్భిణీలుగా నమోదై చెకప్ చేయించుకుంటున్న వారికి ఈ కిట్స్ ఇక్కడి నుండే అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ఎంపిపి ఆరె వీరన్న, ఎంపిటిసిలు కత్తి స్వామి, రాధిక, సర్పంచ్ రమేష్‌నాయక్, ఎంపిడిఓ రోజారాణి, తహసిల్దార్ అశోక్‌కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ అంబరీష, సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ వీరన్న, డాక్టర్ భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**డిసిహెచ్ఓను సన్మానించిన ప్రజాప్రతినిధులు:**

న్యూట్రీషన్ కిట్స్ పంపిణి ప్రారంభ కార్యక్రమానికి గురువారం గూడూరు సిహెచ్‌సిని సందర్శించిన డిసిహెచ్ఓ డాక్టర్ వెంకట్రాములును సూపరిండెంట్ డాక్టర్ వీరన్నతో కలిసి జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, ఎంపిటిసి స్వామి, సర్పంచ్ రమేష్ నాయక్‌లు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు డిసిహెచ్ఓ దృష్టికి ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన సమస్యలను తీసుకువెళ్లారు. వైద్యుల కొరత తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పేషంట్ల పట్ల కొందరు వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీనిపై దృష్టి సారించాలని కోరారు. కాగా గూడూరు సిహెచ్‌సికి వైద్యులను కేటాయించేందుకు సాధ్యమైన మేరకు తాను ప్రయత్నిస్తానని, ఆసుపత్రి సక్రమ

# తెలంగాణా అమరులకు ఘన నివాళి



గూడూరు, జూన్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం గూడూరులో తెలంగాణా అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. గ్రామగ్రామాన గ్రామసభలు ఏర్పాటు చేసి అమరులకు నివాళులర్పిస్తూ తీర్మానం చేసారు. ఈమేరకు గూడూరులోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఉన్న అమరవీరుల స్థూపానికి కనీసం ఉత్సవాల చివరిరోజైనా రంగులు వేసి పూలతో అలంకరించి నివాళులర్పించేందుకు ఏర్పాట్లు చేసారు. కాగా మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, నాయకులు, యువకులు ముందుగా నిర్ణేశించిన సమయానికి అక్కడికి చేరుకొని స్థూపంపై పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తమ ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోసిన అమరవీరులను ఏనాడు విస్మరించవద్దన్నారు. వారిని స్మరించుకోవడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బానోతు సుజాత, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, వైస్ఎంపిపి ఆరె వీరన్న, సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, ఎంపిటిసి సభ్యులు కత్తి స్వామి, నూకల రాధిక, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణి, ఎస్ఐ దిలీప్, కార్యదర్శి భీమానాయక్, బిఆర్ఎస్ మండల కార్యదర్శి నూకల సురేందర్, వార్డుమెంబర్ రవి, విజయ్, ఎల్లయ్య, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. నివాళులర్పించిన అనంతరం అమరవీరుల స్తూపం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ అమరుల సంస్మరణ తీర్మానం చేసారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఎంపిడిఓలతో పాటు మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు బోడ కిషన్ పాల్గొన్నారు.

# సర్పంచ్‌ను సన్మానించిన మాజీ మార్కెట్ చైర్మన్



కేసముద్రం, జూన్ 22, ప్రభాతవార్త

మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, కేసముద్రం స్టేషన్ గ్రామపంచాయతి సర్పంచ్ భట్టు శ్రీనివాస్‌ను మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర సాధన ఉద్యమంలో ఈ ప్రాంతం నుండి శ్రీనివాస్ పోషించిన పాత్రను గుర్తు చేసుకుంటూ ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కొరకు చేసిన ఉద్యమంలో కెసిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు అనేక కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్ర ఆవిర్భావం వరకు శ్రీనివాస్ తన పోరాటాన్ని కొనసాగించారన్నారు. ఇలాంటి ఉద్యమకారుల వల్లనే స్వరాష్ట్ర సాధన కల నెరవేరిందన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ సంకేపల్లి జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

**ఇంటికన్నెలో...**

మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులను అక్కడి సర్పంచ్ సరితరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈమేరకు గురువారం గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామం నుండి ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ శ్రీనివాస్‌నాయక్, ఉద్యోగ జెఏసి నాయకుడు కోతి వెంకటరమణ, చెలగోల మల్లిఖార్జున్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు, గ్రామ కార్యదర్శి సుమన్, గంధసిరి వెంకటేశ్వర్లు, మాన్‌సింగ్, భిక్షం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పంచాయతి కార్యదర్శిని సన్మానించిన ఎంపిపి



గూడూరు, జూన్ 22, ప్రభాతవార్త

కాకతీయ యూనివర్సిటీ నుండి రెండు రోజుల క్రితం పిహెచ్‌డి పట్టా పొందిన మండలంలోని బ్రాహ్మణపల్లి జూనియర్ పంచాయతి కార్యదర్శి బోడ రమేష్‌నాయక్‌ను ఎంపిపి సుజాత, ఎంపిడిఓ రోజారాణిలు ఘనంగా సన్మానించారు. ఈమేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెపిఎస్ రమేష్‌నాయక్‌ను అభినందించిన ఎంపిపి, ఎంపిడిఓలు శాలువాలతో సత్కరించారు. అనంతరం మండలానికి చెందిన పంచాయతి కార్యదర్శులు కూడా రమేష్‌నాయక్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ చంద్రమోహన్, కార్యాలయ సూపరిండెంట్ కరణ్‌సింగ్, ఎ ఒడి ఇమామ్, ఇజిఎస్ ఇసి బన్సీలాల్, నూకల సురేందర్, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రమేష్‌నాయక్ విధులు నిర్వహిస్తున్న బ్రాహ్మణపల్లి గ్రామంలోని పంచాయతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో సర్పంచ్ పూనెం యాకయ్యతో పాటు పాలకవర్గ సభ్యులు జెపిఎస్ రమేష్‌నాయక్‌ను సన్మానించారు.

## ఉద్యమకారుడి కుటుంబానికి ఆర్థికసాయం



కేసముద్రం, జూన్ 22, ప్రభాతవార్త

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కేసముద్రంకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మాందాటి ఏకాంబరం కుటుంబానికి కేసముద్రం స్టేషన్ మేజర్ పంచాయతి సర్పంచ్ భట్టు శ్రీనివాస్ ఆర్థికసాయమందించారు. ఈమేరకు గురువారం ఏకాంబరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడంతో పాటు తెలంగాణ ఉద్యమకారుల తరపున రూ.10వేలు అందజేసారు. అందరికి ఎంతో సన్నిహితంగా ఉండే ఏకాంబ్రం అకాల మరణం కేసముద్రం ప్రాంతానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో చాగంటి కిషన్, శివారపు శ్రీధర్, చిట్యాల వీరన్న, సోమారపు మదార్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నెక్కొండ, జూన్ 22, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన రెండవ వార్డు మెంబర్ షేక్ సుల్తానా రఫీ తండ్రైనటువంటి షేక్ రజాక్‌మియా అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకొని వాసి స్వగృహమునకు వెళ్లి మృతిపట్ల సంతాపం తెలిపి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, దేవనబోయిన వీరభద్రం, దొనికెల సారంగపాణి, చల్లానాగిరెడ్డి, పాడిశెట్టి సత్యం, బొల్లెబోయిన వీరస్వామి, బండారి రమేష్‌యాదవ్, మహమ్మద్ హమీద్ తదితరులు బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాల ఫలమే తెలంగాణ రాష్ట్రం

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఘనంగా తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు

## అమరవీరులకు ఘన నివాళ్లర్పించిన మంత్రి ఎర్రబెల్లి

**ప్రభాతవార్త- హన్మకొండ:**

అమరవీరులు తమ వ్యక్తిగత జీవితాలు, కుటుంబాలను సైతం లెక్కచేయకుండా తొలి, మలిదశ ఉద్యమాల్లో అలుపెరగని కృషి చేశారని వారి త్యాగఫలమే నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి అన్నారు. గురువారం దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు అయిన తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. హనుమకొండలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యేలు, ఆరూరి రమేష్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, జడ్పి చైర్మన్ గండ్ర జ్యోతి, జిల్లా కలెక్టర్లు, సీక్తాపట్నాయక్, ప్రవీణ్య, సీపీ రంగనాథ్ తదితరులలో కలిసి అదాలత్ సెంటర్‌లో అమరవీరుల స్థూపంకు నివాళ్లర్పించి, తెలంగాణ గర్వించదగ్గ మహనీయుల కాళోజి నారాయణరావు, ప్రొఫేసర్ జయశంకర్‌సార్, కొండా లక్ష్మణ్‌బాపూజి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో ఈ రోజు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో మంది అమరవీరుల త్యాగాల ఫలంగా ఏర్పడిందన్నారు. అసువులు బాసిన వీరులను మనం మరిచిపోలేమన్నారు. ఇప్పటికీ ఉద్యమ రోజులు గుర్తు వస్తే బాధ అనిపిస్తుందన్నారు. తాము నష్టపోయిన తరువాతి తరాలు తెలంగాణ రాష్ట్రంలో బాగుపడాలని వీర మరణం పొందారన్నారు. వారికి మనం ఎమి చేసిన తక్కువే అన్నారు. కానీ వారికి అన్ని విధాలా రాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి ఉద్యమ సారథి, నేటి సీఎం కేసిఆర్ అండగా నిలబడ్డారన్నారు. అమరవీరులను, అమరవీరుల కుటుంబాలకు సీఎం కేసిఆర్ గుర్తించారన్నారు. తెలంగాణ అమరవీరుల పథకం కింద 450 మందికి కుటుంబ సభ్యులలో ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారన్నారు. తరువాత మరో 126 మందికి అమరవీరుల కుటుంబ సభ్యుల్లో ఒక్కొక్కరికీ ఉద్యోగం కల్పించారన్నారు. మొత్తం 576 మందికి ఉద్యోగాలు కల్పించారన్నారు. వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచారన్నారు. వారికి కష్టం వస్తే ప్రభుత్వం తరుపున సహాయం చేస్తున్నారన్నారు. సీఎం కేసిఆర్ రైతులు గుండెల్లో బాందవుడిగా కొలువై వుండడం వెనుక ఆరవైయేండ్ల తన్లాటకు సమాదానం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాకారంతో వెనుకబడిన తరుగులు ఒక్కో అడుగు ముందుకు వేస్తూ ఆర్థిక స్వాలంబన సాధిస్తుందన్నారు. గంగాజమునా తెహజీబ్‌కు నిలయమైన తెలంగాణలో, మైనార్టీలు దేశంలో మరెక్కడా లేని విధంగా భరోసాతో ప్రగతి పథంలో దూసుకుపోతున్నారన్నారు. తెలంగాణ వస్తే ఏమొచ్చింది అడిగినోళ్లకు నేడు తెలంగాణ రాష్ట్రం ఆవిష్కరిస్తున్న అధ్భుత విజయాలే సాక్ష్యంగా నిలుస్తున్నాయన్నారు.





# ఫిజియో తెరఫీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**హసన్‌పర్తి జూన్22 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిజియో తెరఫీ సెంటర్‌ను, మానసిక ఆరోగ్య చికిత్సాలయంను వరంగల్ జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ప్రారంభించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సంధర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఎఎన్ఎంలకు బిపి కిట్‌లను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సనీత, జట్పిటిసి సునీత ప్రసాద్, మండల బిఆర్‌ఎస్ నాయకులు పావుశెట్టి శ్రీధర్, అంచూరి విజయ్, 66వ డివిజన్ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్, కందుకూరి చంద్రమోహన్, పెద్దమ్మ నర్సింహారావు, పిట్టల కుమారస్వామి, వీసం సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రజిని కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యర్థాలు ఎక్కడ పడితే అక్కడ వేయవద్దు

దుగ్గొండి, ప్రభాతవార్త : వర్థ్యాలు ఎక్కడ పడితే అక్కడ పడవేయవద్దని పంచాయతీ కార్యదర్శి వైనాల రాజు అన్నారు. మండలంలోని గిర్నిబావి గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం కనిష్క ఫంక్షన్‌హాల్‌కు నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ పశువుల వ్యర్థాలు మురికి నీటిని రోడ్డుపైకి రానివ్వవద్దన్నారు. నోటీసు అందిన వెంటనే పరిశుభ్రతకు ఆటంకం కలగకుండా ఉండాలన్నారు. లేని యెడల గ్రామ పంచాయతీ చట్టం 2018 సెక్షన్ 52 ఏ పారిశుద్యం అంశంలోని జీ.నిబంధన ప్రకారం జరిమానా విధించబడుతుందన్నారు.

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి



**మహబూబాబాద్, జూన్22, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళ శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని జిల్లాపరిషత్ సమావేశమందిరంలో రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు తెలంగాణ అమరవీరుల సంస్మరణసభ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శశాంక, జెడ్పిచైర్మన్ ఆంగోతు బిందు, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డిలతో కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రసాధనలో ఎందరో అమరులు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఉద్యమించారన్నారు. ఆ సంక్షేమ ఫలాలనే నేడు మనం పొందుతున్నామని, నిధులు నియామకాలు ఏర్పాటు చేసుకున్నామని, పోడు భూములకు అటవీహక్కు పత్రాలు పొందబోతున్నామన్నారు. సాగునీటి రంగంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించుకోవడంతో రైతులు సాగును పెంచారని తద్వారా అద్భుతమైన ఫలితాలు వచ్చాయన్నారు. కలెక్టరేట్ల నిర్మాణంతో పరిపాలన కేంద్రీకృతం చేసి సంస్కరణలు ప్రవేశపెట్టామన్నారు. తొలిసారిగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్సి ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానికే దక్కిందన్నారు. అన్ని త్యాగాల్లోకెల్లా ప్రాణత్యాగం గొప్పదని అందుకే సంస్మరణ దినోత్సవాన్ని ఏర్పాటు చేసుకున్నామని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడంలో తెలంగాణ దేశానికే ఆదర్శమన్నారు. అనంతరం రాష్ట్రసాధన ఉద్యమంలో ప్రాణాలు వదిలిన 13మంది అమరుల కుటుంబాలను మంత్రి పూలమాలలు, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అంతకుముందు అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, ట్రైనీ కలెక్టర్ పింకేష్‌కుమార్, జెడ్పీసీఈవో రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి నర్మద, వైస్‌చైర్మన్ ఫరీద్, కళాకారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.











